



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 263 Issue No : 263 | ది. 27-12-2025 Date : 27-12-2025 | శనివారం Saturday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/- |
|---|---|---|---|---|---|---|


# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- పోస్టర్లపై జంతు రక్తం చల్లి భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతి ఏమిటి?
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు అభినందనలు
- అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు









**తిరుపతి, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హెూం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం..** రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్క ృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం

- వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది
- సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- సున్నాను ఆవిష్కరించాం...భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి
- దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం
- తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**తిరుపతి, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశం. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్సిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు."అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్..** "మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది... కానీ విదేశీ పాలన, స్వాతంత్ర్యం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది.

# పవన్ పట్టు... బయట పడ్డ రఘురామ గుట్టు!



**భీమవరం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో "అధికార పంపిణీ", "క్షేత్రస్థాయి ఆధిపత్యం" ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి భీమవరం డీఎస్పీ జయసూర్య బదిలీ వ్యవహారమే నిదర్శనం. కేవలం ఒక పోలీసు అధికారి బదిలీగా కనిపిస్తున్నప్పటికీ, దీని వెనుక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పంతం, జనసేన శ్రేణుల అసంతృప్తి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు అనుచర గణంపై పట్టు సాధించే వ్యూహం దాగి ఉన్నాయి.

**పేకాట క్లబ్బులు.. సివిల్ సెటిల్మెంట్లు!** భీమవరం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల కంటే 'పేకాట శిబిరాల' నిర్వహణే ప్రధాన అజెండాగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. పోలీసుల కనుసన్నల్లోనే ఈ క్లబ్బులు నడుస్తున్నాయని, అందులోనూ కేవలం ఒక వర్గానికి (ప్రధానంగా టీడీపీలోని కొందరికి) మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, జనసేన కార్యకర్తలను 'కుక్కిన పేనుల్లా' పడి ఉండాలని శాసిస్తున్నారన్నది ప్రధాన ఫిర్యాదు. ముఖ్యంగా డీఎస్పీ జయసూర్య.. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజుకు అత్యంత సన్నిహితుడిగా ముద్ర పడటం, ఆయన అండతో జనసేన నాయకులను విస్మరించడం చివరకు పవన్ కల్యాణ్ వద్దకు చేరింది.

**పవన్ కల్యాణ్ ఎంట్రీ.. నివేదికతో గురి!** జనసేన క్యాడర్ నుంచి వస్తున్న ఒత్తిడిని గమనించిన పవన్ కల్యాణ్ ఈసారి రాజీ పడకూడదని నిర్ణయించుకున్నారు. నేరుగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మితో మాట్లాడి, డీఎస్పీ పనితీరుపై నివేదిక కోరడం ద్వారా తన 'పవర్' ఏంటో చూపించారు. "కూటమిలో భాగస్వాములైనంత మాత్రాన ఒకరి ఆధిపత్యాన్ని మరొకరు భరించాల్సిన అవసరం లేదు" అనే సంకేతాన్ని పవన్ ఈ చర్య ద్వారా బలంగా పంపారు.

**జనసేనలో చల్లబడ్డ సెగ..** ఉండి, భీమవరం వంటి నియోజకవర్గాల్లో టీడీపీ ఆధిపత్యం పెరిగిపోతోందని, జనసేన ఉనికి ప్రమాదంలో పడుతోందని భావిస్తున్న క్యాడర్‌కు ఈ బదిలీ ఊరటనిచ్చింది. డీఎస్పీని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయడం అంటే.. రఘురామ కృష్ణ రాజు మార్క్ రాజకీయానికి బ్రేక్ వేయడమేనని స్థానిక టాక్. రఘువీర్ విష్ణు రాకతోనైనా భీమవరంలో రెండు పార్టీల మధ్య సమన్వయం కుదురుతుందా? లేక ఈ పంతాలు మరిన్ని బదిలీలకు దారితీస్తాయా? అన్నది వేచి చూడాలి.

IN THE COURT OF THE HON'BLE XIII[th] ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

M.V.O.P. No. 374/2023

Between :
A. Nazma
A. Akram
A. Noor Nahar ... Petitioners
And
1). M. Sai
2). K. Ganesh
3). Bajaj Allian Z General Insurance Co., Ltd.
4). Cholom S General Insurance Company
Dr. No. 61-22-14A, Gulabhi Thota, Ramalingeswara Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh
... Respondents

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 2వ ప్రతివాదికి పంపిన నోటీసు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు ది. 09-01-2026 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 09-01-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు

**S. నారాయణరావు**
**CH. నాగరాజు, M. శ్రీలత**
**E. శైలజ, I. విజయదుర్గ**
**I. ఆశ్వేర్య, CH. అరవింద్**
వాదుల తరపున అడ్వకేట్స్
విజయవాడ.
సెల్ నెం. : 7032390383
26-12-2025

IN THE COURT OF THE HON'BLE 2[ND] ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

I.A. No. 189/2025
IN
I.P. No. 1/1994
IN
I.P. No. 28/1987

Between :
Kota Madhava Satyanarayana And 3 Others .... Petitioners
And
Suggula Prasad And 4 Others ... Respondents

To
**Respondent No. 1 :**
Suggula Prasad, S/o. Satyanarayana, Hindu, Aged about 46 Years, Resident of D.No. 4-6-12, Tannerpeta, T.M. High School Road, Chittinagar, Vijayawada-520001.
**Respondent No. 3 :**
Suggala Gowri Sankara Rao, S/o. Satyanarayana, Hindu, Aged about 42 Years, Business, R/o. D.No. 5-7/7-39/4, 7th Line, K.L. Rao Nagar, Chittinagar, Vijayawada-520001.

Please take notice that the above Petition posted to 08-01-2026 for your appearance and so that all of you are noticed to appear before the Court on that Day at 10-30 A.M. Else the Petition will be decide in your absence.

**Court Adjournment Date : 08-01-2026**

**Bevara Atchuteswar**
Advocate
D.6-14/1-2, Bhavi Street, Gollapalem Gattu, Vijayawada-1,
Ph. 9848065418
26-12-2025

IN THE COURT OF THE HON'BLE I CIVIL JUDGE, (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S. No. 364/2022

Between :
M/s. Lakshmi Finance Pvt. Ltd., Reptd. by it's Authorised Person G. Suresh ... Plaintiff
AND
Kanna Srinivasu And Other's ... Defendants

To
**ప్రతివాది No. 1 :**
Kanna Srinivasu, S/o. Venkateswara Rao, Hindu, Aged About 23 Years, R/o. D.No. 4-182, 4th Ward, Avanigadda Village & Mandal, Krishna District - 521121.

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో ఒకటవ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందుకోకపోవుటవలన పై తెలిపిన కోర్టు నందు ది. 11-02-2026 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 11-02-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు

**ఐ. వెంకటేశ్వరావు**
వాది తరుపు అడ్వకేట్
విజయవాడ - 2.
సెల్ : 9848150815
26-12-2025

IN THE COURT OF THE HON'BLE I[st] ADDI. CIVIL JUDGE, (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S. No. 1519/2024

Between :
చల్లా బిందు భార్గవి ... వాది
మరియు
తురకా నాగభూషణం ... ప్రతివాది

To
తురకా నాగభూషణం, S/o. T. నాగరాజు, R/o. D.No. 3-51, గుండిమెడ గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522303

పై దావాలో ప్రతివాది అయిన తురకా నాగభూషణం కోర్టు వారి ముందు హాజరగుటకు గాను ది. 20-01-2026వ తేదీన వాయిదా అయి ఉన్నది. ది. 20-01-2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై తమ ఆక్షేపణలను తెలియపరుచుకోవలెను. లేని యెడల తమ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైది.

**N. Bhavani Prasad**
M.A., M.B.A., M.Sc., LL.B.,
Advocate
# 58-1-26, Veerapaneni Plaza, Patamata, VIJAYAWADA-520 010.
26-12-2025

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం..

- మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమృతం" పేరిట శ్రీకారం.
- నియోజకవర్గంలో 32 ఉన్నత పాఠశాలలో 1836 విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజులు పౌష్టికాహారం.
- నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**ఏలూరు/ఆగిరిపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమ ృతం" పేరిట రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టి, సంబంధిత ఉన్నత పాఠశాలలకు విద్యాఅమృతం సరుకుల వాహనాలను జెండా ఊపి ఆయా మండలాలకు పంపించారు. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో గెలుపొందిన నాలుగు మందికి ప్రశంశా పత్రాలు, మెడల్స్ ను అందించి వారిని అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, దేశంలో మన ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపును తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పీ4 కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు. మా తండ్రి నిరుపేద కుటుంబం లో పుట్టారని, ఆర్టీసీలో ప్రయాణం చేస్తే డబ్బులు అవుతాయని క్వారీ లారీలను ఆపి ప్రయాణించేవారని, మా తల్లి,నన్ను అలాగే ప్రయాణం చేసేలా చేసేవారని అన్నారు. ఆయన చేసిన సేవలు, పడ్డ కష్టానికి రుణం తీర్చుకోవాలని ఆయన పేరిట చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కేవలం రెండు నెలలు ముందు నియోజక వర్గానికి వచ్చినను, ప్రజలు మంచి మెజారిటీతో గెలుపు నిచ్చారని ప్రజలకు ఎన్నిసేవలు చేసినా తక్కువ అవుతాయని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు కోసం నా తండ్రి సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటల్ ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలకు "నారా లోకేష్ విద్యామ ృతం" పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని, చదువులో ఏకాగ్రత పెంపొందించడం, మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు మరియు నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు అల్పాహారం ఈ రోజునుండి అందించ నున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని నా తండ్రి కొలుసు పెద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్" ద్వారా అమలు చేయడం జరుగు తోందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించుట నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో 32 ఉన్నత పాఠశాలలు, మొత్తం విద్యార్థులు సంఖ్య 1,836 మంది ఉన్నారని అన్నారు. పబ్లిక్ పరీక్షలు అయ్యేవరకు 100 రోజులు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నం పౌష్టిక అల్పాహారం అందించ బడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి వారానికి సుమారు రూ 1.5 లక్షలు చొప్పున 100 రోజులకు రూ 20 లక్షలు అవుతుందని అన్నారు.

# వంగవీటి మోహన రంగా కు బి.ఏ.ఏ. ఘన నివాళి







**విజయవాడ ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ లో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బెజవాడ బార్ ప్రెసిడెంట్ ఎ కె బాష అధ్యక్షత వహించి మోహనరంగా ఆంధ్ర రాష్ట్రానికి చేసిన క ృషిని ఆయన ధైర్యాన్ని మెచ్చుకొని ఒక్క బెజవాడే కాదు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మొత్తం రంగా కి అభిమానులు ఉంటారని ఆయన పేదల పాలిట పెన్నిధి అని న్యాయం కోసం ధర్మం కోసం ఎవరికైనా ఎదురు తిరిగి నిలబడతారని ఆయన మనల్ని వదిలి ఎన్నో సంవత్సరాల అయినా కూడా ప్రజలు ఆయనని మరవకుండా ఇంత ఘనంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఆయనని స్మరిస్తున్నారు అంటే దానికి కారణం ఆయన ధైర్య సాహసాలే అని వ్యాఖ్యానించారు. మరియు బెజవాడ బార్ సభ్యురాలైన టీ సౌజన్య ఏపీపీగా సెలెక్ట్ అయినందుకు గాను ఈ సందర్భంగా ఆమెక్నె అభినందనలు తెలియజేస్తూ బెజవాడ బార్ అసోసియేషన్ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ కె.వి రంగారావు, గవర్నింగ్ బాడీ, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సురాబత్తుల మల్లేశ్వర రావు గారు, ప్రముఖ న్యాయవాది పుప్పాల శ్రీనివాసరావు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదుల పాల్గొని రంగా కి నివాళులర్పించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం జరిపించారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల పంపిణీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ)**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా శుక్రవారం హఫీజ్ పేట్ విలేజిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది..విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో విజయలక్ష్మి మరియు రమ్య జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు ఆషా మరియు రాధ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయండి

## అదికారులకు జోనల్ మేనేజర్ ఆదేశం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ,జి హెచ్ ఎం సీ,అలాగే అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు,ఎగ్జిక్యూటీ ఇంజనీరింగ్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,ప్రజలకు ఎటువంటిఈ ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే తెలియచేసారు.

# అమాయక హిందువులపై దాడులు చేస్తే సహించం

## బంగ్లాదేశ్ లోని అరాచక శక్తులకు బిజెపి శ్రేణుల వార్నింగ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ):**బంగ్లాదేశ్ లో హిందులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ కోరారుతు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ఎంటి కమ్యూనిటీ హాల్ నుండి వెదిరి టౌన్షిప్,వాణి నగర్ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వరకు బిజెపి సీనియర్ నాయకులు,, భజరంగ్ దళ్,ఆర్ ఎస్ ఎస్,విహెచ్ పి నాయకులు,కాలని వాసులు,ప్రజలు శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని,మా మంచి తనాన్ని అలుసుగా తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. హిందువులు తలుచుకుంటే ప్రపంచంలో ఏ శక్తి మమ్మల్ని ఆపలేదని అంతవరకు తెచ్చుకోకూడదని హెచ్చరించారు. బంగ్లాదేశ్ లాంటి క్రూరత్వం లాంటి దేశాలు మరికొన్ని ఉన్నాయని,అవన్నీ తమ పద్ధతులు మార్చుకోవాలని వారికి హెచ్చరికలు జారీచేస్తున్నామని తెలిపారు.ప్రపంచం మొత్తం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతుంటే దాని పై దృష్టి పెట్టకుండా అమాయకులైన హిందువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# వంగవీటి రంగా జీవితం అందరికీ ఆదర్శప్రాయం..!

## 50 ఎస్టీ కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ..



**కోడూరు,డిసెంబర్26( వార్తా ప్రభ) :**దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రజల పోరాటమే తన పోరాటం అని నమ్మిన వ్యక్తి రంగా అని, భౌతికంగా చనిపోయిన పేదవాళ్లు చేసే బ్రతి పోరాటంలో రంగా ఎప్పుడు బ్రతికే ఉంటారని, కాపు సంఘ నాయకులు పేర్కొన్నారు.శనివారం వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని కోడూరు మండల కాపు సేనా అధ్యక్షులు నాగం రఘు ఆధ్వర్యంలో కోడూరు, ఉల్లిపాలెం ప్రధాన సెంటర్లో ఉన్న రంగా విగ్రహాలకు వివిధ పార్టీలకు చెందిన కాపు సంఘ నాయకులు, రంగా అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కోడూరు సొంత మార్కెట్, ఉల్లి పాలెం కరకట్ట పై నివసించే 50 నిరుపేద యానాదులకు దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ సందరరేగా కుల మత రాజకీయాలకతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మోహనరంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రంగా అభిమానులు పాల్గొన్నారు.

# న్యాయపోరాటం విస్తృతం చేస్తాం!!

- అక్రమ కూల్చివేతను ఉపేక్షించం
- బాధితుల ఏడుపు తప్పక తాకుద్ది
- ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలి
- ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి
- రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తమలపాకుల వ్యాపారం నిర్వహించే సిరిశెట్టి మల్లేష్ భవనం అక్రమ కూల్చి వేతపై న్యాయపోరాటం విస్తృతం చేస్తాం అని తన డిమాండ్ వినిపించారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేర బాధిత కుటుంబానికి మద్దతుగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ప్లకార్డులు ప్రదర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే స్థానిక ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా నేత సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ...... అక్రమ కూల్చివేతను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం అని అన్నారు. న్యాయం కోసం ఆరు రోజులుగా ప్రధాన చౌరస్తాలో కూల్చిన భవనం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేస్తున్న కుటుంబ సభ్యుల, బాధితుల ఏడుపు తప్పక తాకుద్ది అని హెచ్చరించారు. ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలి అని, ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.

# సేవ్ రామగుండం!!

- ఎమ్మెల్యే ఆలోచన విధానం మారాలి
- రాజ్ ఠాకూర్ మల్లేష్ కుటుంబానికి ఇల్లు కట్టించి ఇవ్వాలి
- కాంగ్రెస్ నాయకులు జ్ఞానం పెంపొందించుకోవాలి
- బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి అలాగే ప్రభుత్వ పాలన నుండి సేవ్ రామగుండం అంటూ బిజెపి, బీఆర్ఎస్ పలు పార్టీలు అఖిలపక్షంగా ఏర్పడి వ్యాపార భవనం కోల్పోయిన బాధితుడు సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుద్ధిచేసి వివిధ డిమాండ్లతో కూడిన విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ....... స్థానిక ఎమ్మెల్యే ఆలోచన విధానం మారాలి అని డిమాండ్ చేశారు. రాజ్ ఠాకూర్ మల్లేష్ కుటుంబానికి ఇల్లు కట్టించి ఇవ్వాలి అని కోరారు. కాంగ్రెస్ నాయకులు జ్ఞానం పెంపొందించుకోవాలి అని సూచించారు. అభివృద్ధి అభివృద్ధి అంటూ నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఇప్పటికైనా కూల్చివేతలను ఆపివేసి భాదిత కుటుంబాలకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థానం 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు...

## ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు...



**కూకట్ పల్లి, డిసెంబర్26(వార్తా ప్రభ):**కూకట్పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు శుక్రవారం మంగళ వాయిద్యాల మహానాదంతో, వేదోచ్చారణల మధ్య ఆలయంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా గోపూజ, భూతబలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, శైవశుద్ధి మహా పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, ప్రాశణ, దీక్ష కంకణధారణ, అఖండ దీపారాధన, అస్త్రరాజార్చన, సూర్య నమస్కారాలు, చతుర్వేద పారాయణం, నీరాజనాలు, మంత్రపుష్పాలతో నిర్వహించిన పూజలు ఆలయ ప్రాంగణాన్ని దివ్య ఆధ్యాత్మిక కాంతులతో నింపాయి.ఈ మహోత్సవాలను ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతుల నేతృత్వంలో భక్తి, నియమం, సంప్రదాయ పరిరక్షణతో అతి ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి రాజేశ్వరరావు తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30, 31 తేదీలలో జరిగే ఏనుగు అంబారీపై అయ్యప్ప స్వామి ఊరేగింపుతో పాటు 18 కళాశాల మహా పడిపూజ మహోత్సవంలో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# ఏఎస్టీ సూపర్ సింగర్ గ్రీట్ అండ్ మీట్






**హైదరాబాద్ : డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎస్టీ సూపర్ సింగర్ పోటీ భాగంగా శుక్రవారం గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ సింగర్ పోటీకి చెందిన ప్రాయోజకులు 15 మంది ఫైనలిస్టులను కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే గ్రాండ్ ఫైనల్‌కు ముందస్తు శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో అన్ని ప్రాయోజకులు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి 15 మంది ఫైనలిస్టుల్లో ఒక్కొక్కరిని ఎంపిక చేసుకుని జనవరి 4న జరిగే గ్రాండ్ ఫైనల్ వరకు వారిని ఉత్సాహపరచడం, ప్రోత్సహించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే బాధ్యతను స్వీకరించారు.ఈ క్రమంలో ప్రధాన ప్రాయోజకులు (టైటిల్ స్పాన్సర్) రాజేశ్ అగర్వాల్ (రాజేశ్ కార్పొరేషన్) సుశ్రీ కనక్ పిత్తిని, గాయత్రి – అనిరుద్ధ గుప్తా (డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) రోహన్ అగర్వాల్‌ను, అమిత్ గోయల్ (ఎలిక్సిర్ ఫార్మసీ మెడికల్ సెంటర్) ఉమేశ్ కుమార్ అగర్వాల్‌ను, పవన్ అగర్వాల్ (హోటల్ రాయల్టన్) సందీప్ కుమార్ అగర్వాల్‌ను, శిల్పా వికాస్ కేశాన్ (కేశాన్ ఇండస్ట్రీస్) అమిత్ కుమార్ అగర్వాల్‌ను, ఉర్మిలా రూపేష్ అగర్వాల్ (పాఖీ ఫూల్స్ ) శిఖా అగర్వాల్‌ను, అజయ్ నేవాటియా (ఫివస్త్రా) అశోక్ బంసల్‌ను, ప్రదీప్ రామరఖ్యా (మారుతి రిచ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్) వికాస్ అగర్వాల్‌ను, సంజయ్ అగర్వాల్ (సమర్ గ్రీన్ రిసార్ట్) ప్రశాంత్ దేవ్ గుప్తా, మనోజ్ అగర్వాల్ (డి ఎస్ ఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ స్పేస్ డెవలపర్స్) విశాల్ అగర్వాల్, సబితా అగర్వాల్ (స్టేట్‌మెంట్ కౌట్యూర్ స్టూడియో) విశ్వనాథ్ అగర్వాల్, హనుమాన్ దాస్ మాలు (ది ప్లాటినమ్ హోటల్) నిధిష్ సింఘల్, ప్రమోద్ కేడియా (అగ్రసేన్ బ్యాంక్) దీపక్ అగర్వాల్, ఆర్ఎస్ అరోరా రబ్బర్ కార్పొరేషన్ మాణికలాల్ అగర్వాల్, ఏబీసీ ప్రైవేట్ లిమిటెడ్ అనూప్ కుమార్ అగర్వాల్ ప్రోత్సహించే బాధ్యతను స్వీకరించారు. గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని ప్రాయోజకులు, సమాజం కోసం నిర్వహించిన ఈ పోటీలో ప్రతి దశలో పాటించిన పారదర్శకత, క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాయోజకులుగా భాగస్వాములైనందుకు గర్వంగా భావించారు.కార్యక్రమానికి ముందు అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కేశాన్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డా. దిలీప్ పంసారి, వైస్ చైర్మన్ మహేంద్ర అగర్వాల్ తదితరులు మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజా అర్చనలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ చైర్మన్ డా. దిలీప్ పంసారి ఈ పోటీ ఆరంభం నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రయాణాన్ని వివరిస్తూ, ఈ సమయంలో ఎదురైన మంచి%--%చెడు అనుభవాలను పంచుకున్నారు. అలాగే 80 మంది పోటీదారులు, ప్రాయోజకులు, ప్రత్యక్ష, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రాండ్ ఫినాలేకు అందరి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజ సహ కార్యదర్శి డా. సీమా జైన్, కోశాధికారి ఆంచల్ గుప్తా కూడా హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఫైనలిస్ట్ తారలు తమకు ఇష్టమైన పాటలను ఆలపించి సభకు మరింత శోభను చేకూర్చారు. కార్యక్రమాన్ని ప్రధాన ఎంసీ సుప్రియా వేద చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అశోక్ జిందల్, దినేష్ పంసారి, పంకజ్ సంఘీ, శీతల్ రుంగ్టా, దినేష్ అగర్వాల్, నిశ్చింత్ అగర్వాల్, రాజ్‌కుమార్ అగర్వాల్ తదితరుల సహకారం ప్రశంసనీయం అని చెప్పారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# నేత్రదానం చేసిన దాన గుణం!!

- ఇద్దరు అంధులకు దాసరి మల్లమ్మ కళ్ళు
- అభినందించిన సదాశయా ఫౌండేషన్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**నేత్రదానం చేసిన దాన గుణం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోనికి వెళ్తే..... గోదావరిఖని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ (62) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు సదాశయా ఫౌండేషన్ సూచనతో మల్లమ్మ నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేశారు. అవయవాలు మనిషితో పాటే మట్టిలో కలిసిపోకుండా అవయవదానం చేసి డిఫెక్టివ్ వ్యక్తులకు ఉపయోగపడే ఆలోచన చేయడం నిజంగా అభినందించదగిన విషయమని ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు మల్లమ్మ కుటుంబ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, రామకృష్ణ, రమేష్, రాజిరెడ్డి, వాసు, చంద్రమౌళి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తా

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా బంజారా స్మశాన వాటికను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్మశాన వాటికలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ,ప్రజలను అడిగి తెలుసుకున్నారు.బంజారా స్మశాన వాటికలో సీసీ రోడ్డు,బోర్‌వెల్ రిపేర్,స్నానపు గదుల ఏర్పాటు,బర్నింగ్ పాయింట్, సరిపడా లైటింగ్,మెయిన్ గేట్ నిర్మాణం వంటి మౌలిక వసతులు అత్యవసరంగా అవసరమని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ధామం ప్రతి మనిషి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ.అలాంటి పవిత్ర స్థలంలో మౌలిక వసతుల కొరత ఉండకూడదు.స్మశాన వాటికలో అవసరమైన అన్ని వసతులు కల్పించడమే మా బాధ్యత"అని తెలిపారు.బంజారా స్మశాన వాటిక అభివృద్ధికి సంబంధించి స్నానపు గదుల నిర్మాణం,బోర్‌వెల్ మరమ్మతులు,సీసీ రోడ్డు,బర్నింగ్ పాయింట్ ఏర్పాటు,లైటింగ్,మెయిన్ గేట్ నిర్మాణం, బెంచీలు ఏర్పాటు,పిచ్చి చెట్లు తొలగింపు,శుభ్రత పనులు వంటి అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని స్మశాన వాటికల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళున్నామని,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశలవారీగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు శ్రీరామ్,నర్సింగ్ నాయక్,కిషన్,బబ్లూ,విజయ్, ఉమామహేశ్,ప్రభు, రంగస్వామి, చిన్న,రవి,పండు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 27న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల ధర్నా

## కూకట్ పల్లి నుంచి జర్నలిస్టులందరూ తరలి రావాలి

**కూకట్ పల్లి,డిసెంబర్ 26(వార్తా ప్రభ):** జర్నలిస్టులను విభజించి పాలించేలా తీసుకువచ్చిన జీవో 252 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (143) ఆధ్వర్యంలో 27న చేపట్టనున్న కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే 143) అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిర్ నాగరాజు యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు పిలుపునిచ్చారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా నాన్చుతూ ఇప్పుడు సవరణ పేరుతో అక్రిడేషన్ జర్నలిస్టులు, మీడియా జర్నలిస్టులంటూ విభజిస్తూ జీవో జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో వల్ల చాలామంది జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులను పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున టియుడబ్ల్యూజే 143 వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్నాన్ మారుతి సాగర్ లు ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కూకట్ పల్లి జర్నలిస్టులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

# ఎడిటోరియల్

## పీపీపీ వివాదంలోకి కేంద్రం.. వైసీపీ ఏం చేస్తుందో?

ఏపీలో పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణంపై నెలకొన్న వివాదం ఆసక్తికర మలుపు తిరిగింది. కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షం వైసీపీ కోటి సంతకాల ఉద్యమంతో ఈ అంశాన్ని ప్రజల్లో విస్తృత చర్చకు పెట్టింది. అధికార, విపక్షాల మధ్య ఈ వివాదం దుమారం రేపుతుండగా, ఆకస్మాత్తుగా కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఎంట్రీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. పీపీపీ విధానంపై టీడీపీ కూటమిని తీవ్రంగా విమర్శిస్తున్న వైసీపీ.. కేంద్రం కూడా మద్దతు ఇవ్వడాన్ని ఎలా స్వీకరిస్తుందనేదే ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారిందని అంటున్నారు. బీజేపీతో సత్సంబంధాలు కోరుకుంటున్న వైసీపీ అధినేత జగన్.. కేంద్ర వైద్య మంత్రి జేపీ నడ్డా అభిప్రాయంతో ఏకీభవిస్తారా? విభేదిస్తారా? అన్నదే రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. పీపీపీ విధానంపై కూటమి ప్రభుత్వం ప్రకటించిన నుంచి వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ ప్రభుత్వం వస్తే పీపీపీ విధానంలో నిర్మించిన కాలేజీలను వెనక్కి తీసుకుంటామని, కాంట్రాక్టర్లను జైళ్లలో పెడతామంటూ వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీవ్ర హెచ్చరికలు చేశారు. దీంతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నాలుగు కాలేజీల బిడ్లకు కేవలం ఒక చోట ఒక సంస్థ మాత్రమే బిడ్ దాఖలు చేసింది. జగన్ హెచ్చరికల వల్లే పీపీపీ విధానంపై కాలేజీల నిర్మాణానికి కాంట్రాక్టు సంస్థలు ముందుకు రాలేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా.. ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కు రాసిన లేఖ అనూహ్యంగా వివాదాన్ని మలుపు తిప్పిందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీపీపీ విధానాన్ని బాగుందని ప్రశంసించడంతోపాటు వైబెలిటీ గ్యాప్ ఫండింగ్ లో సగం వాటాను కేంద్రం కూడా భరించడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇప్పటికే దేశవ్యాప్తంగా డయాలసిస్ కేంద్రాలను కేంద్రం పీపీపీ విధానంలో నడుపుతోందని ఉదహరించారు. సత్ఫలితాలిచ్చిన ఈ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలు ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి నడ్డా కోరడాన్ని విశేషంగా చెబుతున్నారు. వైసీపీ వ్యతిరేకిస్తున్న పీపీపీ విధానంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి బహిర్గతమవడంతో కూటమి పెద్దలు ఊపిరి పీల్చుకున్నారు. కేంద్రం కూడా పీపీపీకి మద్దతు ఇస్తుండటంతో కాంట్రాక్టు సంస్థలు కూడా ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. అయితే ఈ విషయంలో వైసీపీ నిర్ణయమే ఉత్కంఠ రేపుతోంది. పీపీపీ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వైసీపీ కేంద్రంపైనా విమర్శలు చేస్తుందా? లేక ఈ విషయంలో నిర్ణయాన్ని మార్చుకుంటుందా? అనేది ఆసక్తి రేపుతోందని అంటున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో సఖ్యతగా ఉండటానికే ప్రాధాన్యమిస్తోందని, ఆ పార్టీ నేతలు ఎవరూ ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో పీపీపీపై కేంద్ర నిర్ణయాన్ని ఇకపై కూటమి నేతలు హైలెట్ చేసే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే పీపీపీపై ముందుకు వచ్చేవారిని అరెస్టు చేస్తామని జగన్ ప్రకటించడాన్ని ప్రస్తావిస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ పలు ప్రశ్నలు లేవనెత్తారని అంటున్నారు. పీపీపీకి మద్దతు ఇస్తున్న ప్రధాని మోదీని అరెస్టు చేయిస్తారా? అంటూ గతంలో మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. అయితే అప్పట్లో ప్రధాని పేరును ఆయన వ్యూహాత్మకంగా ప్రస్తావించారని అంతా భావించారు. కానీ, ఇప్పుడు కేంద్ర మంత్రి నడ్డా లేఖ రాయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టంగా వెల్లడైందని చెబుతున్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన లతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగ కమిటీ ప్రకటన

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇందుకూరి యువరాజు, కొలిపాకుల చరణ్ నియామకం




విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ శుక్రవారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడిగా ఇందుకూరి యువరాజు, ప్రధాన కార్యదర్శిగా కొలిపాకుల చరణ్ లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గవాణిజ్య విభాగ కమిటీ ను ప్రకటించారు.

## హుందాగా బ్రతకాలి



కోల్పోతే వ్యక్తిత్వము
జీవితమే నిర్వీర్యము
అటుఇటు కాని చివరికి
అవుతుంది జీవచ్ఛవము
ఉండాలి హుందాగా
బ్రతకాలి గౌరవంగా
ఘన కార్యాలు చేసేసి
నిలవాలి ఉన్నతంగా
స్థిరత్వం మాటల్లో
మేటి పనులు చేతల్లో
ఉంటేనే గొప్పతనము
జీవితానికి అర్థము
నీకంటూ ప్రత్యేకత
గౌరవించే అర్హత
కల్గియుండాలి తప్పక
నెరవేర్చాలి బాధ్యత

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# పేద ప్రజల గుండెచప్పుడు వంగవీటి మోహన రంగా

- జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాళి
- వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా రంగా 37వ వర్ధంతి




**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)** పేద ప్రజల గుండెచప్పుడుగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా నిలిచిపోయారని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాళులర్పించారు. శుక్రవారం శంకర్ కేఫ్ సెంటర్లో రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో స్వర్గీయ మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామినేని ఉదయభాను మాట్లాడుతూ పేద , బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా దానిని పరిష్కరించేందుకు వంగవీటి మోహనరంగా ముందుండేవారిని కొనియాడారు. ఆయన ఎల్లప్పుడూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పరితపించారని అన్నారు . స్వర్గీయ రంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్న మహా నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధారంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి స్వర్గీయ మోహన రంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన మహనీయుడని కొనియాడారు. ఆయన హత్యకు గురై 37 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ రంగా ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారని అన్నారు. స్వర్గీయ మోహనరంగా ఆశయాల సాధనకై కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బొమ్మసాని సుబ్బారావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మాచవరం ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సూరాబత్తుల మల్లేశ్వరరావు, జనసేన నాయకులు బొలిశెట్టి వంశీ, ఐజా గ్రూపు చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా), నామన ఉమామహేశ్వరరావు, అప్పలరాజు, కుప్పా విజయభాస్కర శర్మ, జనసేన నాయకులు మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష, బీసీ సంఘం నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో వంగవీటి రంగాకు చెక్కుచెదరని స్థానం

- జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాళి
- మైలవరపు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా రంగా 37వ వర్ధంతి




**విజయవాడ, పశ్చిమ డిసెంబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల హృదయాల్లో స్వర్గీయ వంగవీటి మోహనరంగారావుకు చెక్కుచెదరని స్థానం ఉందని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం విద్యాధరపురం సితార వి ఎం రంగా చౌక్ సెంటర్లో 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలవేసి ఉదయభాను నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు మరియు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామినేని ఉదయభాను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా స్వర్గీయ వంగవీటి రంగా నిలిచి ఉన్నారని కొనియాడారు. ఆయన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఆయన హత్యకు గురయ్యారని అన్నారు. అనుక్షణం ప్రజల కోసం పరితపించిన మహా నాయకుడు వంగవీటి మోహన రంగాను ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. రంగా ఆశయాల సాధనకై కృషి చేస్తామని ఉదయభాను చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఎన్డీఏ కూటమి కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, బుల్ల విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర, మరుపిళ్ళరాజేష్, అత్తలూరి పెద్దబాబు, ఉమ్మడి చంటి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు గునుకుల పుల్లయ్య, చింతలపూడి సత్యనారాయణ, మిర్యాల వెంకటేశ్వరరావు, సుంకర కృష్ణ , మైలవరపు వీరబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు రంగా అభిమానులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న కెబిఎన్ పూర్వ విద్యార్థుల సమావేశం

*ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎం.పి. కేశినేని శివనాథ్*

**పూర్వవిద్యార్థులైన సివిల్ అధికారులు, సినీ, టీవీ రంగ ప్రముఖుల రాక**




**విజయవాడ పశ్చిమ డిసెంబరు 26:(వార్తా ప్రభ ప్రతినిధి)** తమ కళాశాల 60వ వార్షికోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సమావేశం అత్యంత భారీగా నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది డి.పి.రామకృష్ణ చెప్పారు. గురువారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాల 1965లో ప్రారంభించారని, అప్పటి నుంచి వేలాది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి, దేశవిదేశాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. కళాశాల అధ్యాపకుల బోధన, ప్రోత్సాహం తమ విజయాలకు కారణమన్నారు. కళాశాల అభివృద్ధికి పునరంకితం కావాలనే లక్ష్యంతో కెబిఎన్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (కోసా) ఏర్పాటుచేసామన్నారు. 28వ తేదీ ఆదివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించే పూర్వవిద్యార్థుల సమావేశానికి విజయవాడ ఎం.పి. కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. కోసా కార్యదర్శి జె.ఎన్.శ్రీనివాసు మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ ఛీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటివ్ ఆఫీసర్, ఐ ఎఫ్ ఎస్ అధికారి చంద్రశేఖర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఇందిరా కల్యాణ్, ఆదినన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రసన్నశ్రీ, 'సి' ఛానెల్ ఎం.డి రమేష్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసు, జబర్దస్త్ ఫేం సుడిగాలి సుధీర్, సినీ టీవీ రంగ ప్రముఖులు ఇంద్రనీల్, సుహాస్ తమ పూర్వ విద్యార్థులని, వీరంతా ఈ సమావేశానికి హాజరువున్నారని చెప్పారు. కార్యక్రమ సంధాన కర్త, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ తమ కళాశాల నాక్ ఎ డబల్ ప్లస్ గ్రేడ్ సాధించడం వంటి ఎన్నో విజయాలకు, కళాశాల చేస్తున్న సేవా కార్యక్రమాలకు పూర్వవిద్యార్థులు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ 25 మందికి పైగా పూర్వ అధ్యాపకులతో పాటు సుమారు నాలుగు వేల మంది ఈ కార్యక్రమానికి హాజరువుతున్నట్లు చెప్పారు. విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కోసా ట్రెజరర్ ఎన్.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ డి.హేమచంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన లతో.........

### టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ ప్రకటన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పైడిమాల సుభాషిణి, పాలవాయి దాసు నియామకం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ శుక్రవారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలుగా పైడిమాల సుభాషిణి, ప్రధాన కార్యదర్శిగా పాలవాయి దాసు లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ ను ప్రకటించారు.

## ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన లతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీ ప్రకటన

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తజనోత్ శ్రీనివాస్ నాయక్, ఇట్టా భవానీ నియామకం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా తజనోత్ శ్రీనివాస్ నాయక్ , ప్రధాన కార్యదర్శిగాఇట్టా భవానీ లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎస్టీ సెల్ కమిటీ ను ప్రకటించారు.

# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం ను సద్వినియోగం చేసుకోండి




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనధికార భవనాలను క్రమబద్ధీకరించుటకు "భవన క్రమబద్ధీకరణ పథకం %-% 2025 ను జారీ చేసిన జీ ఓ నెంబర్ 225, ఎమ్ ఏ మరియు యూ డి (ఎమ్) డిపార్ట్మెంట్ నవంబర్ 12 2025 ప్రకారం అమలు చేసిందని, . ఈ పథకం కింద 1985 జనవరి 1వ తేదీ తర్వాత నుండి 2025 ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించిన అనధికార భవనాలు, లేదా ఆమోదిత నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు విస్తరణలు క్రమబద్ధీకరణకు అర్హులని, అర్హులైన భవన యజమానులు పథకంమార్చి 11.2026 లోపు దరఖాస్తులను సమర్పించవలసి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ పోర్టల్ www.bps.ap.gov.in ద్వారా మాత్రమే సమర్పించాలని, దరఖాస్తులను అర్హత కలిగిన లైసెన్స్ టెక్నికల్ పర్సనల్ ద్వారా తయారు చేసి, అవసరమైన పత్రాలతో కలిపి ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ పథకం డిసెంబర్ కింద 31 1997కు ముందు నిర్మించిన భవనాలకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ రుసుముపై 25% రాయితీ మంజూరు చేసిందని, దీని కోసం డిసెంబర్ 31.1997 లోపు చెల్లించిన ప్రాపర్టీ ట్యాక్స్ రశీదు జతపరచాలని అన్నారు. అర్హులైన అన్ని భవన యజమానులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకొని తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తరువాత దరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించేవారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో వంగవీటి రంగా కు నివాళులు.




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి వేడుకలు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. టీడీపీ సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రదాంజలి ఘటించారు... కుల మతాలకు , రాజకీయాలకు అతీతంగా వంగవీటి మోహనరంగా పేద ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రంగా పాటు పడ్డారని గుర్తు చేశారు.. రంగా ఆశయ సాధనే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు.. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అబ్దుల్ ఖాదర్, కూటమి కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, నరేంద్ర రాఘవ , కూటమి నాయకులు, .సుజనా .మిత్రలు పాల్గొన్నారు...

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పంచామృతాభిషేకం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పంచముఖ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేక కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు.శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ధనుర్మాస లో స్వామివారి జన్మనక్షత్ర సందర్భముగా పంచామృత అభిషేకము నిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపూడి సుబ్రహ్మణ్యం తెలిపారు.అట్లనే ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి నాడున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్నారని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి సహాయ అర్చకులు పవన్ కుమార్ శర్మ తెలిపారు. ఎవరైనా ఉభయ దాతలు వ్రతంలో పాల్గొంటే మీ యొక్క గోత్రనామములు నమోదు చేసుకోవాల్సిందని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు

## మహిళలచే సామూహిక కుంకుమార్చన



**కోడూరు,డిసెంబర్26( వార్తా ప్రభ) :** కోడూరు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద 21వ మండల మహా పడిపూజ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మాలికాపురత్తమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో మహిళలు మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# నేటి తరం రాజకీయ నాయకులకు వాజ్ పాయి జీవితం ఆదర్శనీయం

**శాసనసభ్యులు యార్లగడ్డ**

**గన్నవరం : జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుదీర్ఘ రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయం చేసిన వాజ్ పాయ్ లాంటి మహానుభావుడిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాలు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి జన్మదినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో రోటరీ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ తొలిసారి ప్రధానిగా పదవి చేపట్టిన వాజ్పేయి పార్లమెంటులో బల నిరూపణ సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రల వల్ల ఒక ఓటు తో పదవిని కోల్పోయారని గుర్తు చేశారు. ఆనాడు వాజపేయి నైతిక, రాజకీయ విలువలు కట్టుబడి 13 రోజులు ప్రధాని గా పనిచేసి పదవిని వదులుకున్నారని తెలిపారు. ఆనాటి వాజ్పేయి త్యాగం నేడు దేశవ్యాప్తంగా బిజెపి జైత్రయాత్రకు పునాదిగా



యార్లగడ్డ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న వాజ్పేయి తన వాక్చాతుర్యంతో అందరినీ మెప్పించేవారని ప్రత్యర్థి పార్టీల్లోను ఆయనకు అభిమానులు ఉండటం విశేషమన్నారు. దేశ ప్రధానిగా ప్రోఖ్రాన్ అణు పరీక్ష నిర్వహించడం ద్వారా మన దేశ అణు సత్తాని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు మన దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేశారని కొనియాడారు. వాజపేయ్ వివాదరహితుడుగాను, అవినీతి మచ్చలేని నాయకుడిగా చివరి వరకు కొనసాగారని ఆయన జీవిత చరిత్ర ను దేశవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు తెలిసేలా పాఠ్యపుస్తకంగా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. వాజ్పేయి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు యార్లగడ్డ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గుడపాటి తులసి మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాదెండ్ల మోహన్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషు మాధవి, మాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేడూరు శేషు బాబు, మండల అధ్యక్షులు నీలం అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్, శరణాల మాలతి, కిసాన్ మోర్చా నాయకులు గోపి, అరుణ కుమారి, వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, పాలడుగు నాని, జనసేన నాయకులు చిమటా రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి,ధైర్యం,త్యాగం. వంగవీటి రంగా జీవితానికి నిదర్శనం

**అక్కల రామ్మోహన్రావు (గాంధీ)**




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):**వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా కొండపల్లిలో ఘనంగా నివాళులు అర్పించారు. జనసేన పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) పాల్గొన్నారు. రంగా విగ్రహానికి పూలమాల వేసి అమర్ రహే వంగవీటి మోహన్ రంగా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేరు నేటికీ స్ఫూర్తి, ధైర్యం, త్యాగాలను సూచిస్తుందని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదని.చనిపోయి 37 సంవత్సరాలు కావస్తున్న తెలుగు రాష్ట్రాల్లో ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు అంటే నాయకుడిగా ఆయన నడిచిన తీరు నేటితరం నాయకులకు స్ఫూర్తి అని తెలిపారు.వంగవీటి మోహనరంగా అంటే అన్ని కులాల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడే ఏకైక నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలోకొండపల్లి పట్టణం వైస్ చైర్మన్ చుట్టగుదురు శ్రీను, కౌన్సిలర్ అడప వెంకయ్య, కో ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, షేక్ నగీనా,గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బసవ ఉమామహేశ్వరరావు, చెరుకుమల్లి రాధికా,కరిమికొండ బాలాజీ, అప్సర్,దాము భవాని,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీదా రవిచంద్రను కలిసిన సల్మా షిరీన్



**చేజర్ల డిసెంబర్ 26 (వార్తాప్రభ)** నెల్లూరు సంతపేట లోని స్వర్గీయ ఆనం వివేకానంద రెడ్డి సమావేశ మందిరం నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన నెల్లూరు జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మరియు ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి బాధ్యతలు తీసుకున్న శుభ సందర్భంగా వారిని ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి షేక్.సల్మా షిరీన్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చేజర్ల మండల అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ మరియు తెలుగుదేశం మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బిల్లుపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రెడ్డిగూడెం, డిసెంబర్ 26, (వార్తాప్రభ ప్రతినిధి),** రెడ్డిగూడెం మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థోపెడిక్ ఎంజె నాయుడు ఆసుపత్రి ద్వారా స్థానిక అమర్ భవన్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన స్పందన లభించింది. 275 మంది కి వైద్య సేవలు అందించారు. వీరిలో 45 మంది కి ఎంఆర్ఐ మరియు వివిధ సమస్యలు నిమిత్తం రిఫర్ చేయడం జరిగింది. రోగులకు ఉచితం మందులు, ఇన్జక్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాఫర్, డైరెక్టర్ సందీప్ తమ సేవలను అందించగా వైస్ ఎంపీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చాట్ల రాబర్ట్ , జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రెటరీ గుడిసె ప్రభాకర్ రెడ్డి , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవ రెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు పైడిమర్ల శ్రీనివాస రెడ్డి, యువ నాయకులు గుంటక కులదీప్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ, పోలీసుల మధ్య రంగ వర్ధంతి వివాదం

**మచిలీపట్నం డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వంగవీటి మోహనరంగా వర్ధంతి ను పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం నగరంలో కూటమి నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు వేరువేరుగా ర్యాలీగా వెళ్లి రంగా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించాలని అనుకున్నారు. ఇరు పార్టీ కు చెందిన నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి వెళ్లే సమయం ఒకటి కావడంతో శాంతి భద్రతలకు భంగం కలుగుతాయేమోనని అనుమానంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. కూటమి నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్ళే సమయం ఒకటే కావటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ను సంప్రదించి మాట్లాడారు. అనంతరం పోలీసులు, వైసిపి నాయకులకు కొన్ని సూచనలు చేశారు. ర్యాలీ సమయాన్ని మార్పు చేయవలసిందిగా వైయస్సార్సిపి పార్టీ నాయకులు పేర్ని నానిని, పోలీసులు కోరారు. దీనిపై వైసిపి నాయకులు నాని పోలీసులతో విభేదించారు. ముందస్తు చర్యలో భాగంగా కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పేర్ని నాని ఇంటి వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ర్యాలీ సమయాన్ని మార్చేది లేదని తేల్చి చెప్పడంతో కాస్తంత ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. మచిలీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు



వైఎస్ఆర్సిపి పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య నానితో చర్చించి, నచ్చ చెప్పడంతో సమయాన్ని మార్పు చేయడానికి అంగీకరించారు. దీనితో ఉద్రిక్తత వాతావరణం సద్దుమణిగింది. కూటమి నాయకులు ర్యాలీ అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ర్యాలీగా బయలుదేరి వెళ్లి వంగవీటి మోహన రంగ కు ఘనంగా నివాళులర్పించారు. కూటమి, వైఎస్ఆర్సిపి పార్టీ ల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వంగవీటి మోహనరంగా కు నివాళులర్పించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# చిరస్మరణీయులు వంగవీటి మోహన రంగా-మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిరస్మరణీయుడు వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంగవీటి రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి రంగా 37 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకొని చారిత్రాత్మకమైన కోనేరు సెంటర్లో రంగా చిత్రపటానికి గనులు, భూగర్భ , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ,జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంగవీటి రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు రాయగిరి రామ్ మోహన్ రావు కూడా మంత్రి వెంట ఉన్నారు. అనంతరం పట్టణ పరిధి పలు ప్రాంతాలలో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కోనేరు సెంటర్లో ఏర్పాటుచేసిన సభ లో పాల్గొన్నారు. ఈ సభలో పలువురు నాయకులు నగరంలోని ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా చిరస్మరణీయుడని అన్నారు. విజయవాడ శాసనసభ్యులుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తిని అన్నారు. ఆయన చేసిన మంచి కార్యక్రమాలను కొనిఆడారు. అనంతరం నగరంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకటరావు, మాదివాడ రాము,వాలిశెట్టిమల్లి, వాలిశెట్టి తిరుమలరావు, లోగిశెట్టి స్వామి,వడ్లమూడిచిన్న,రాధిక మాధవి,లంకిశెట్టి నీరజ,వెన్న సురేష్,చలమలశెట్టి సత్యనారాయణ,



మానేపల్లి ఉషారాణి,విన్నకోట సంధ్య, రాయగిరి నాగబాబు,పరిమి మురళి, చిలకలపూడి సాయిదేవ్,పిచ్చయ్య,గళ్ళా తిమోతి,శాయన శివయ్య, పినిశెట్టి వేణు,గంపలకృష్ణ, రామినాయుడు మోకా రవి ఉడుముల, బుజ్జి,సమీర్, భాషి, చంటి, చిరంజీవి, నాగరాజు, గోవింద్ నాగేశ్వరావు, రాజేష్పడమట నాగరాజు, జన్ను నాగరాజు,తిరుమలశెట్టి, రాజు,మంత్రి పృథ్వి,గణేష్,రంగా అభిమానులు,పుర ప్రముఖులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల శ్రేణులు శత వార్షికోత్సవాలు




**జగ్గయ్యపేట డిసెంబర్ 26 (వార్తప్రభ)**భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) డిసెంబర్ 26 శుక్రవారం నాటికి నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. గ్రామస్థాయి నుండి కమ్యూనిస్టు శ్రేణులు శత వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం సి పి ఐ జగ్గయ్యపేట నియోజకవర్గ పట్టణ సమితిల ఆధ్వర్యంలో నూరు వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో ఉన్న పిల్లలమర్రి భవన్లో వేడుకలను నిర్వహించుకున్నారు. మొదటిగా పార్టీ కార్యాలయంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకులు భోగ్యం నాగులు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచిపెట్టారు. నూరువసంతాలు పూర్తి అయినసందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహానికి పార్టీ కార్యాలయం ముందు ఉన్న డివైడర్ పై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్ర ఎంతో ఉత్కృష్టమైనదని కొనియాడారు. కమ్యూనిస్టుల అమూల్యమైన త్యాగాలు వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు, ఉద్యమాలతో ఎంతో ఘనమైన చరిత్ర కలిగి ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీనేనని తెలిపారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి డిసెంబర్ 26వ తేదీ నాటికి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కమ్యూనిస్టులు ఆనందంగా ఒక ఉత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దోపిడి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ ఆవిర్భవించిన పార్టీ సిపిఐ అన్నారు. స్వాతంత్రం కోసం దేశ ఐక్యత, లౌకిక ప్రజాస్వామ్యం,సమాఖ్య వ్యవస్థ పరిరక్షణ మార్క్సిస్టు,లెనినిస్టు సైదాంతిక పునాదులపై సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఉందన్నారు. కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థి – యువజన, వివిధ తరగతుల ప్రజానీకం జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ఎన్నో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి త్యాగాలతో పునీతమైన ఉజ్వల చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు చరిత్ర నేటి యువతరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.కమ్యూనిస్టు పార్టీలను అణగదొక్కేందుకు బూర్జువా పార్టీలు, హిందూ మతతత్వ పార్టీలు కృషి చేస్తున్నాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుకు ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై పేద మధ్య నిరుపేద వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన చేస్తున్న కమ్యూనిస్టుల త్యాగాలను నేటి యువత గుర్తుంచుకోవాలన్నారు.జీవిత చరమాంకంలో కమ్యూనిస్టుల ఐక్యత కోసం ఉజ్వలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కోసం పరితపించిన ఆనాటి కమ్యూనిస్టులైన కామ్రేడ్.చంద్ర రాజేశ్వరరావు,ఇంద్రజిత్తు గుప్తా,ఏపీ బర్ధన్, నీలం రాజశేఖర్ రెడ్డి, గిరి ప్రసాద్, గీతా ముఖర్జీ,ఇంద్రదీప్ సిన్హా, మల్హోత్రా, పార్వతీకృష్ణ, మోహిత్ సేన్, పీకే వాసుదేవ నాయక్,రమేష్ చంద్ర వంటి ఉద్దండులైన నేతలందరూ సైద్ధాంతికంగా ఎంతో లోతైన నాణ్యత ప్రమాణాలతో నివేదికలు తీర్మానాలపై జాతీయ సమితి సమావేశాలు జాతీయ మహాసభల్లో ఎంతో గంభీరంగా అర్థవంతంగా విజ్ఞానదాయకంగా చర్చలు జరిపే వారని భిన్నాభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేసే వారని తెలిపారు. సామాన్య ప్రజల సమస్యలపై ఇకముందు కూడా దేశ రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ,సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదదర్శులు మా శెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా,సీనియర్ కమ్యూనిస్టు నాయకులు నంబూరు చలపతిరావు, షేక్ మీరా, ముజీబ్,షేక్ కరీం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి రంగా కృషి మరువలేం-జంపాల సీతారామయ్య




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగా చేసిన కృషి మరువలేనిదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కొండపల్లి బీ కాలనీ సెంటర్ లో ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపాల మాట్లాడుతూ పేద ప్రజల కోసం పోరాడిన ఏకైక నాయకుడిగా రంగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. పేదల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రంగా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ సుభాని, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ బి.ఉమామహేశ్వరరావు, కరిమికొండ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కు జాతీయ గుర్తింపు కావాలి

**ఏపీడీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్.**



**జగ్గయ్యపేట డిసెంబర్ 26 (వార్తప్రభ)**రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి, డప్పుకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఏపీ డబ్బు కళాకారుల సంఘం (ఏపీడీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లో గల సిఐటియు కార్యాలయంలో శుక్రవారం మండల డప్పు కళాకారుల సంఘం మహాసభ డప్పు కళాకారుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 4వ తారీఖున విశాఖపట్నంలో జరిగే కార్మిక ప్రదర్శనలో భాగస్వామ్యం కావాలని, పాటకు, ఆటకు గుర్తింపునిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డప్పుకు ఎందుకు గుర్తింపునివ్వడం లేదని మండిపడ్డారు. డప్పులు వాయించేది దళితులు కాబట్టే అంటరానివారిగా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేర్చుకున్న కళలకు రూ.7 వేలు పెన్షన్ ఇస్తుండగా, ప్రాచీన కళ డప్పును నమ్ముకున్న కళాకారులకు రూ. 4 వేలే పెన్షన్ ఇస్తారా..? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. డప్పు కళాకారుల వయోపరిమితిని 45కు తగ్గించి పెన్షన్ రూ. 7 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార కాలం గడిచిపోయినా ఇప్పటివరకు డప్పు కళాకారుల పెన్షన్ కు ఆన్లైన్ ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డప్పు కళాకారులకు ధార్మిక క్షేత్రాల్లో ప్రదర్శనలకు, ట్రస్ట్ బోర్డుల్లో మెంబర్లుగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు కార్డులివ్వడంతో పాటు బస్సు, రైలు ప్రయాణల్లో రాయితీ ఇవ్వాలని సూచించారు. ఉండడానికి ఇల్లు, డప్పు కళ అంతరించపోకుండా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రూ.10 లక్షల ప్రమాద బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. డప్పు కళాకారులు సమరశీల ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలరని నాయకులు పిలుపునిచ్చారు.

**బినూతన మండల కమిటీ ఎన్నిక** డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులుగా యండ్రాతి ప్రకాష్ రావు, మండల ఉపాధ్యక్షులుగా ఆదిమండ్ల అబ్రహం, మండల కార్యదర్శిగా ఆదిమల్ల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా జే వెంకట్రావు కమిటీ సభ్యులుగా బి ప్రసాద్ పి రామారావు ఐ కోటేశ్వరరావు నెమలి ఆనందరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# వీ ఎం రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తాం

**కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రంగా వర్ధంతి కార్యక్రమం**




**మంగళగిరి:డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బడుగు, బలహీన వర్గాల నాయకుడు దివంగత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని కాపు సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి కాపు సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వంగవీటి మోహన రంగా చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు అండగా తాము నిలబడతామని తెలిపారు. జై కాపునాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాపు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా కేవలం ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహా నాయకుడు అని తెలిపారు. పార్టీలకతీతంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, జనసేన నాయకులు అనిల్ బాబు, శివ నాగేంద్రం, నారిశెట్టి చంద్రశేఖర్, కాపు సంఘం నాయకులు తులం సాంబశివరావు, ఇండ్ల సత్యం, బత్తుల గణపతి, యుగంధర్, పోతన చిరంజీవి, నాగేశ్వరరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# బి.బి.ఏ.కు 5 ఫ్యాన్లు అందచేసిన సంపర దుర్గా శ్రీనివాస్



**విజయవాడ లీగల్, డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర దుర్గా శ్రీనివాస్ బెజవాడ బార్ అసోసియేషన్ లైబ్రరీకి ఐదు ఫ్యాన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి గురువైన తెన్నేటి భాస్కరరావు జ్ఞాపకార్థం ఈ ఐదు ఫ్యాన్లు బెజవాడ బార్ అసోసియేషన్ లైబ్రరీకి ఇచ్చినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అధ్యక్షులు ఏకే భాషా, ప్రధాన కార్యదర్శి కనిశెట్టి వెంకట రంగారావు, జాయింట్ సెక్రెటరీ వరహాలక్ష్మి, లైబ్రేరియన్ కార్యదర్శి కంచెర్ల త్రినాధ్ కుమార్,ఈ.సి.సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు

## ముక్కోటి ఏకాదశి - మోక్ష మార్గాన్ని సూచించే మహాపర్వదినం

హిందూ ధార్మిక సంప్రదాయాలలో అత్యంత పవిత్రమైన దినాలలో ముక్కోటి ఏకాదశికి విశిష్టమైన స్థానం ఉంది. ధనుర్మాసంలో (మార్గశిర మాసం) శుక్లపక్ష ఏకాదశి తిథిన వచ్చే ఈ పర్వదినాన్ని సాధారణంగా వైకుంఠ ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ రోజున ఉపవాస దీక్ష చేసి శ్రీమహావిష్ణువును లక్ష్మీదేవితో సహా భక్తిశ్రద్ధలతో పూజిస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.హిందూ ధర్మ చరిత్రలో అత్యంత పవిత్రమైన ఏకాదశులలో ముక్కోటి ఏకాదశి ఒకటి. ఈ పర్వదినానికి సంబంధించిన పురాణ కథనాలు, ఆధ్యాత్మిక భావనలు భక్తుల మనసుల్లో విశేష భక్తి భావాన్ని కలిగిస్తాయి. ‘ముక్కోటి’ అనే పదానికి రెండు ముఖ్యమైన అర్థాలు ఉన్నాయి. ఒకటి మూడు కోట్ల దేవతలు కాగా, రెండవది ముక్తి ం కోటి, అంటే మోక్షానికి దారి. ఈ రోజున దేవతలందరూ వైకుంఠంలో శ్రీమహావిష్ణువును దర్శిస్తారని, అలాగే మానవులకు మోక్ష మార్గం తెరుచుకుంటుందని హిందూ శాస్త్రాలు పేర్కొంటాయి.పురాణాల ప్రకారం, ఒకప్పుడు మురాసురుడు అనే రాక్షసుడు దేవతలను మరియు లోకాలను తీవ్రంగా వేధించాడు. దేవతల ప్రార్థనలకు స్పందించిన శ్రీమహావిష్ణువు అతనితో ఘోర యుద్ధం చేసి సంహరించాడు. ఆ యుద్ధానంతరం విష్ణువు వైకుంఠానికి వెళ్లిన రోజు మార్గశిర శుక్ల ఏకాదశిగా పేర్కొనబడింది. ఆ రోజునే వైకుంఠ ద్వారం తెరుచుకుందని పురాణాలు చెబుతాయి. మరో కథనం ప్రకారం, ఈ రోజున దేవతలందరూ వైకుంఠానికి చేరుకుని విష్ణువును పూజించడంతో ఈ ఏకాదశికి ముక్కోటి అనే పేరు స్థిరపడింది.ప్రాచీన కాలంలో ఆలయాలలో గర్భగుడికి ఉత్తర దిశలో ప్రత్యేక ద్వారం ఉండేది. దీనిని వైకుంఠ ద్వారంగా భావించేవారు. సాధారణ రోజుల్లో మూసి ఉండే ఈ ద్వారాన్ని ముక్కోటి ఏకాదశి రోజున మాత్రమే తెరచే సంప్రదాయం ఏర్పడింది. ఉత్తర దిశను ఆధ్యాత్మికంగా మోక్షానికి సూచికగా భావిస్తారు.ఆళ్వారులు, వైష్ణవ ఆచార్యులు ముక్కోటి ఏకాదశికి విశేష ప్రాధాన్యం ఇచ్చారు. ఏడాదికి 24 ఏకాదశులు వచ్చినప్పటికీ, ముక్కోటి ఏకాదశిని అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు పది రోజులపాటు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పిస్తారు. అలాగే శ్రీరంగం శ్రీరంగనాథ స్వామి ఆలయంలో 21 రోజులపాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. కాంచీపురం వంటి వైష్ణవ క్షేత్రాలలో ఈ పర్వదినాన్ని మహోత్సవంగా జరుపుతారు. భక్తి ఉద్యమం ద్వారా ఈ పండుగ సామాన్య ప్రజల వరకు విస్తరించింది.ముక్కోటి ఏకాదశి కేవలం ఉపవాస దినం మాత్రమే కాదు. ఇది ఇంద్రియ నియంత్రణ, ఆత్మపరిశీలన, నామస్మరణకు అంకితమైన పవిత్ర రోజు. ఈ రోజున చేసిన దానధర్మాలు, జపతపాలు అనేక రెట్లు ఫలిస్తాయని శాస్త్రాలు పేర్కొంటాయి. నేటి ఆధునిక జీవన ఒత్తిడిలో ఉన్న మనిషికి ఈ పర్వదినం ఆత్మశాంతి, భక్తి, నైతిక విలువలను గుర్తుచేసే దినంగా నిలుస్తోంది.ముక్కోటి ఏకాదశి మానవ జీవితానికి మోక్ష మార్గాన్ని సూచించే మహత్తర సందేశాన్ని అందిస్తుంది. ఇది ఒక పండుగ మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక ప్రయాణానికి దారి చూపే పవిత్ర దినంగా హిందూ సంస్కృతిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

**డా. ఎస్. నాగరాజు**
**తిరుపతి**
**సీనియర్ జర్నలిస్ట్**

## మహానాయకుల సేవలు మర్చిపోలేనిది -బొర్రా కిరణ్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** నిజాయతీ, అపారమైన జ్ఞానం, సమర్థత, ప్రజా సేవకు ప్రతీకగా నిలిచిన నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అయితే.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా అని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ కొనియాడారు. అదేవిధంగా స్థానిక అభివ ృద్ధి ప్రదాత కోమటి భాస్కర్ రావు అని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ ఎమ్మెల్యే వి.ఎం.రంగా, మాజీ ఎమ్మెల్యే కోమటి భాస్కరరావు వర్ధంతులు సందర్భంగా కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో మన్మోహన్ తీసుకున్న దూరద ృష్టి నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దశను చూపాయన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం క ృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు రంగా అని పేర్కొన్నారు. రంగా సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహానాయకుడని కొనియాడారు.

## వంగవీటి కి ఘనంగా నివాళి



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 26( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు జనసేన అధ్యక్షుడు దొడ్డ వినయ్ శుక్రవారం జగ్గయ్యపేట లో స్వర్గీయ వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రెవిన్యూ వ్యవస్థలో సమగ్ర ప్రక్షాళన జరగాలి

### శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**జగ్గయ్యపేట డిసెంబర్ 26 (వార్తప్రభ)**విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన జిల్లా రివ్యూ కమిటీ సమావేశానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు,కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థలో పూర్తిస్థాయి ప్రక్షాళన అత్యవసరం అని అన్నారు.నియోజకవర్గంలో ఎదురవుతున్న రెవిన్యూ సమస్యలు తాసిల్దార్ స్థాయి నుంచి ఆర్డీఓ కార్యాలయం, అక్కడి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు తిరుగుతున్నప్పటికీ సమస్యల పరిష్కారం మాత్రం నెలలు, సంవత్సరాలు పడుతున్నదని విమర్శించారు.ఈ ఆలస్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తన వద్దకు నేరుగా అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వాటిని సంబంధిత శాఖలకు పంపినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు వ్యవస్థలపై నమ్మకం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టి వేగంగా ముందుకు వెళ్తుంటే, రెవిన్యూ వ్యవస్థ మాత్రం “ఎక్కడ వేసిన గొంగడి అక్కడే” అన్న చందంగా నిలిచిపోయిందని అన్నారు. ఇది ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే పరిస్థితి అని హెచ్చరించారు.అదేవిధంగా జగ్గయ్యపేట %-% షేర్ మహమ్మద్ పేట రోడ్డును ఫోర్ లేన్ గా అభివృద్ధి చేయడానికి ఇప్పటికే రూ.4 కోట్లు మంజూరయ్యాయని, మిగిలిన రూ.2.80 కోట్లు డీఎంఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేస్తే రోడ్డుపనులు పూర్తవుతాయని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామని తెలిపారు.జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ కాలనీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, అలాగే దుర్గాపురం ఇళ్ల పట్టాలు, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం డీఎల్ఆర్ %-% సీసీఎల్ లో పెండింగ్ లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.రెవిన్యూ శాఖలో ముఖ్యంగా అడంగులు, మ్యూటేషన్, రీ-సర్వే వంటి అంశాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటికి వెంటనే స్పష్టమైన పరిష్కార మార్గం చూపకపోతే అధికారుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా, ఆటోనగర్ పరిధిలో ఉన్న కర్మాగారాల వల్ల వాయు మరియు జల కాలుష్యం తీవ్రంగా పెరుగుతోందని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) అధికారులతో మాట్లాడి కొంత మేర నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందని, అయినప్పటికీ కాలుష్యం పూర్తిస్థాయిలో నియంత్రణలోకి రావాలని కోరారు.ఇక జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న ఏపీఐఐసీకి చెందిన సుమారు 500 ఎకరాల భూమిని ప్రభుత్వం ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కోసం కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి జరగాలని ఎన్నో సంవత్సరాలుగా కోర్టుల్లో ఉన్న కేసులను పరిష్కరించి ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత, శాసనసభ్యులకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ప్రైవేట్ వ్యక్తులకు భూములు కేటాయించడం సబబు కాదని అన్నారు. ఈ విధమైన కేటాయింపులను తక్షణమే విరమించుకోవాలని అధికారులను కోరారు.

# కొండపల్లి దర్గా ఉత్సవాలకు పూర్తి భద్రత ఏర్పాట్లు

### మొబైల్ సహాయ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
### ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ రాజశేఖర్ బాబు





**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవలకు పూర్తి భద్రత ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు. శుక్రవారం ఉరుసు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక మొబైల్ కంట్రోల్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తమని అన్నారు. పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా చూస్తామన్నారు. అమ్మవారినవరాత్రి ఉత్సవాలు, గుణదల మేరీ మాత ఉత్సవాల వలె గంధం మహోత్సవం సమిష్టి క ృషితో విజయవంతం చేద్దామని తెలిపారు.లైటింగ్ ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల ఏర్పాట్లపై కలెక్టర్ తో సమావేశం నిర్వహిస్తామన్నారు.తొక్కిసలాట తోపులాటలు లేకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ప్రణాళిక బద్ధంగా భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.కొండపల్లి దర్గా గంధం మహోత్సవం పోలీస్ శాఖకు ప్రత్యేకం అని ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ముందుగా ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా కమిషనర్ ను దర్గాలో ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి పి, ఎసిపి, ఇబ్రహీంపట్నం సీఐ,ఎమ్మార్వో, టిడిపి నాయకులు, ఉరుసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కామినేని.

### వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం.



**కైకలూరు డిసెంబర్ 26 (వార్తా ప్రభ)**స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం కైకలూరులోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కైకలూరు వైస్ ఎంపీపీ మంగినేని రామక ృష్ణ ఆధ్వర్యంలో సుమారు 250 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డా. కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు రంగా అభిమానులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు

### ఉరుసు ఏర్పాట్లను పరిశీలించిన జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి)**:కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 429 వ ఉరుసు మహోత్సవం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. శుక్రవారం నాడు ఉరుసు ఏర్పాట్లను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా జంపాలను దర్గాలో ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత క ృష? ప్రసాద్ ఆదేశాలతో అధికారులు సమిష్టి తో కలిసి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీగా ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా భద్రత, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం వద్ద తోపులాట జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటిపిఎస్ అధికారులతో మాట్లాడి ఉరుసు మహోత్సవానికి సహకరించాలని మరోసారి కోరారు. విఐపి కార్ల పార్కింగ్, కాలినడక దారి ఏర్పాటు పై ద ృష్టి సారించాలని భక్తులకు అలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్న వైసీపీ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నా చందంగా వైసిపి పేటీఎం బ్యాచ్ వ్యవహరిస్తుందని అపహస్యం చేశారు టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మద్ ఫైజాన్. తలా తోక లేని విధానంతో వైసీపీ అధ్యక్షుడు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత రాజధాని ఇదే అన్నారు గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారు. పి పి పి విధానమంటే ప్రైవేట్ కరణ కాదని సాక్షాత్తు రాష్ట్ర గవర్నర్ అజీజ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ గ ఇలా అందరూ మీ వైసీపీ నాయకులకు జగన్మోహన్ రెడ్డి కు చెప్పినా కూడా అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. మీరు అవినీతి చేసి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిపోయి ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసినటువంటి మీరు చిల్లర కాకపోతే ఏమవుతారు అని, కరుమూరి వెంకట్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో, చంద్రబాబు నాయుడు మీద గాని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై కానీ ఆవాకుల చావాకులు పెళ్తే సహించేది లేదని హెచ్చరించారు.

## గోపికా గీతం (తిరుప్పావై)

### ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం
### పాశురం - 11



కఱ్ఱుక్కఱవై కణంగళ్ పలకఱన్దు
శట్రార్ తిఱలళియ చ్చెన్రు శెరుచ్చెయ్యుమ్
కుట్రమొన్రిల్లాద కోవలర్తమ్ పొర్కొడియే
పుట్రరవల్ గుల్ పునమయిలే పోదరాయ్
శుట్రత్తుతోళిమా రెల్లారుమ్ వన్దునిన్
ముట్రమ్ పుహున్దు ముగిల్వణ్ణన్ పేర్పాడ
శిట్రాదే పేశాదే శెల్వప్పెణ్ణాట్టి ! నీ
ఎట్రుక్కు రంగమ్ పొరుళేలో రెమ్బావాయ్. ఎం11ఎం

వివరణ: యాదవ కుల వైభవం - గోపిక సౌందర్య వర్ణన

ఈ పాశురంలో ఆండాళ్ తల్లి ఒక సౌందర్యవతి అయిన గొల్లభామను, ఆమె వంశ గొప్పతనాన్ని వర్ణిస్తూ నిద్రలేపుతున్నారు. ఈమె పశుసంపదతో, పరాక్రమంతో తులతూగే “దోషరహితమైన” (కుట్రమొన్రిల్లాద) యాదవ వంశంలో జన్మించిన “బంగారు తీగ” (పొర్కొడి).

**1. యాదవ కుల విశిష్టత:**“ఓ గోపికా! నీవు ఎటువంటి వంశంలో పుట్టావో తెలుసా? లేగ దూడలని కలిగిన ఆవుల మందల నుండి సమృద్ధిగా పాలను పితికే సంపద గలవారు, తమ జోలికి వచ్చిన శత్రువుల బలాన్ని, గర్వాన్ని అణచివేసే పరాక్రమవంతులు, ఎటువంటి దోషము లేనివారైన యాదవకుల వంశానికి నీవు ఒక ‘బంగారు తీగ’ వంటి దానివి.”

**2. గోపిక సౌందర్య వర్ణన:**“పుట్టలో ఉండే పాము పడగ వంటి నాజూకైన నడుము కలిగిన దానా! అడవిలో విహరించే నెమలి వంటి (పునమయిలే) వయ్యారం కలదానా! నీ రూపం, నీ నడక ఆ యాదవ కులానికే వన్నె తెచ్చాయి. అటువంటి నీవు మేల్కొని బయటకు రా.”

**3. సఖుల నిరీక్షణ - కృష్ణ కీర్తన:** “నీ చుట్టాలు, స్నేహితురాళ్ళు (శుట్రత్తు తోళిమార్) అందరూ నీ ఇంటి ముంగిట (ముట్రమ్) చేరి ఉన్నాము. ఆ మేఘవర్ణుడైన శ్రీకృష్ణుని (ముగిల్వణ్ణన్) దివ్య నామాలను పాడుతున్నాము.

కానీ, ఓ సంపన్నురాలా (శెల్వప్పెణ్ణాట్టి)! నీవు కనీసం కదలడం లేదు, మాతో మాట్లాడటం లేదు (శిట్రాదే పేశాదే). నీవు ఇలా ఎందుకు గాఢ నిద్రలో మునిగి ఉన్నావు? దీని అంతరార్థం ఏమిటి?”

సందేశం - ఆధ్యాత్మిక జాగృతి

ఈ పాశురం భక్తులకు ఒక గొప్ప మార్గనిర్దేశం చేస్తుంది:

నిష్కల్మషమైన భక్తి: “కుట్రమొన్రిల్లాద” (దోషం లేని) అనడంలో ఉద్దేశ్యం, భగవంతుని తప్ప మరే ఇతర కోరికలు లేకపోవడమే నిజమైన వైష్ణవ లక్షణం అని చెప్పడం.

ఆచార్య నిష్ఠ: ఇక్కడ గోపాలకులని కీర్తించడం అంటే, జ్ఞాన సంపదను (పాలను) ఇచ్చే ఆచార్య పరంపరను గౌరవించడం.

అహంకార రాహిత్యం: ఎంతటి ఐశ్వర్యం, సౌందర్యం ఉన్నా, భగవంతుని నామస్మరణ ముందు అవన్నీ తక్కువే. మౌనం వీడి, అందరితో కలిసి స్వామిని కీర్తించడమే నిజమైన ఐశ్వర్యం.

**పిలుపు:**“ఓ యాదవ గోపికలారా! రండి, ఆలస్యం చేయకండి. మనలోని గర్వాన్ని, బద్ధకాన్ని వదిలి, ఆ నీలమేఘ శ్యాముని గుణాలను పాడుతూ పరమానందాన్ని పొందుదాం.”

**ఆండాళ్ తిరువడిగలే శరణం**
**రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులను కలిసిన ఏఎంసి డైరెక్టర్ షర్మిల



**అనుమసముద్రంపేట డిసెంబర్ 26 (వార్తాప్రభ)** ఏ ఎస్ పేట టిడిపి నాయకురాలు ఆత్మకూర్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ షేక్.షర్మిల సిరాజ్ శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందరరేగా బీద రవిచంద్రను మర్యాదపూర్వకంగా నెల్లూరులోని మంత్రి ఆనం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలిశారు.ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఈ సమావేశం లో ఆమెను నెల్లూరు జిల్లా తెలుగుదేశం దేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మరో పదవికి నియమితులైన షేక్.షర్మిల సిరాజ్,ను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర,జిల్లా టిడిపి సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,ఏఎస్పేట సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ షేక్. ఖాజామీయా మైనార్టీ నాయకులు షేక్.నజీర్ మండలంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి



**చేజర్ల డిసెంబర్ 26 (వార్తాప్రభ)** ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని చేజర్ల ఎస్సై తిరుమలరావు సూచించారు.శుక్రవారం ఆదురుపల్లి కూడలిలో ఆయన స్వయంగా దుకాణాల వద్ద పరిశీలించి మాట్లాడారు.దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలను రోడ్డుపైన నిలపకూడదని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే రద్దీ ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించిన ప్పటికీ కొందరు వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారని ఇకపై ఇలాంటి చర్యలు పునరావ ృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించాలని కోరారు.

# పేదల హృదయాల్లో సుస్థిర స్థానం రంగా సొంతం - ఎమ్మెల్యే రాము

● జనసేన, టిడిపి ఆధ్వర్యంలో స్వర్గీయ రంగా 37వ వర్ధంతి కార్యక్రమాలు.. ● రంగా విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. కూటమి నాయకులు..

**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** పేదలకు అండగా నిలిచే తత్వమే వంగవీటి మోహనరంగాకు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమాలు జనసేన, టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బేతవోలు లో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వి.ఎం. రంగా అంటూ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య ఆధ్వర్యంలో ఏజీకే స్కూల్ సెంటర్లో జరిగిన వేడుకల్లో రంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానుభావుడైన రంగ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. పేదల కోసం ఆయన చేసిన మంచి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాల ద్వారా చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సందర్భంగా పేదల కోసం రంగా చేసిన పోరాటాలను కూటమి నాయకులు స్మరించుకున్నారు. వర్ధంతి కార్యక్రమాల్లో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు..



బేతవోలులో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పోలాసి ఉమా, తిరుపతిరావు, శొంఠి రామకృష్ణ, పెన్నేరు విశ్వనాథ్, చీకటి సూర్యనారాయణ, ఉక్కుపాటి కుమార్, కొలుసు రాజా, యేసు పాదం, లోయ శివాజీ, కొడాలి రామరాజు, అట్లూరి స్వరూప్, సీతయ్య, నెరుసు కాశీ, గోవాడ శివ, లోయ విజయ్.. జనసేన పట్టణాధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, వేమూరు శ్రీనాథ్, బుడమ వీర్రాజు, బోయిన శ్రీనివాస్ మూర్తి, శేషం మురళి, తిరపతి, బోయిన చంటి, షేక్ నాగుల్ భాష, సుధా బత్తుల వెంకటేష్, సాయి, శనక్కాయల జనార్ధన్ రావు, వెంకటేష్, బాను, సుంకర వెంకట్, ఎర్రపోతూ సుబ్బారావు, కనకదుర్గ, సౌమ్య, శిరీష, కల్పన.. ఏ జి కే



స్కూల్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో పంద్రాజు సాంబయ్య, సందు పవన్, వాసే మురళి, లింగం ప్రసాద్, గుడివాడ జోన్స్, గోకవరపు సునీల్, పోలాసి ఉమా, పట్టపు చిన్న, యార్లగడ్డ సుధారాణి, తులసి రాణి, మజ్జడ నాగరాజు, దేవాది నాగేశ్వరరావు, రమేష్ చౌదరి, కంచర్ల సుధాకర్, గొర్ల పాండురంగారావు, ఆలీ, భాష, కుమార్, కోనా కేశవ, శేఖర్, మురుగేష్, రాజేష్, రెడ్డి షణ్ముఖ, ప్రభాకర్, గోకరకొండ బలరాం, మోహన్, వేమూరు శ్రీనాథ్, కోడూరి ప్రభు, ఏసుపోగు, రంగా రాధా మిత్రమండలి సభ్యుల గిరి, సాయన నాని, బాబి, కె.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడిగా గుత్తా చంటి



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని బొమ్ములూరుకు చెందిన గుత్తా శివరామకృష్ణ (చంటి)కు కృష్ణాజిల్లా జిల్లా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడిగా పదవి అందుకున్న ఆయనను పలువురు అభినందించారు. బొమ్ములూరు సర్పంచ్‌గా, గుడివాడ రూరల్ మండల అధ్యక్షునిగా, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌గా పదవులు అలంకరించారు. ఇప్పుడు టీడీపీ కృష్ణాజిల్లా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావటం పట్ల ఆయనకు పార్టీ నేతలు సమ్మెట బ్రహ్మజీ, మారేళ్ల వెంకటేశ్వరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బీసీ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా దారం..



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** బీసీ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ అధ్యక్షురాలిగా గుడివాడకు చెందిన దారం నాగమణిని నియమిస్తూ పార్లమెంట్ సభ్యులు, జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం ఆం. ప్ర. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్ లు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీల అభ్యున్నతికి కృషిచేసిన దారం నరసింహారావు ఆశయాలకనుగుణంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలిగా నాగమణిని బీసీ సంఘాల నాయకులు అభినందించారు.

## గౌడ మహిళ పట్టణాధ్యక్షురాలిగా యార్లగడ్డ..



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** పట్టణ గౌడ మహిళా సంఘం అధ్యక్షురాలిగా యార్లగడ్డ సుధారాణి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఇటీవల బేతవోలులో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో గౌడ సంఘ పెద్దలు ఆమె ఏకగ్రీవ నియామకానికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో సుధారాణి మాట్లాడుతూ తనపై బాధ్యతతో నమ్మకంతో పదవి కట్టబెట్టిన పెద్దలకు గౌడ సోదర సోదరీమణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహిళా సంఘం అధ్యక్షురాలుగా నియమితులైన సుధారాణిని సంఘ నేతలు మరీదు కరుణ, చింతా రేణుక, లక్ష్మీరాజ్యం, పంతంగి హేమ, యార్లగడ్డ నాగమణి, సృతి సుబ్బలక్ష్మీ, గౌడ సంఘ నాయకులు కాగిత సుబ్రహ్మణ్యం, చింతా చంద్రగౌడ్, యార్లగడ్డ సాంబశివరావు తదితరులు అభినందనలు తెలిపారు.

## అమ్మ జన్మనిస్తే.. రక్తదాత పునర్జన్మ నిస్తాడు..



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరూ రక్తదానము చేయండి ప్రాణాలు కాపాడండి అమ్మ జన్మనిత రక్తదానం చేస్తే పునర్జన్మ అవుతుందని కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య అన్నారు. శుక్రవారం ఉదయం పామర్రు మండలం కొమరోలు గ్రామ నివాసి ముళ్ళపూడి బుజ్జి (వయసు 59 సంవత్సరాలు) షుగరు వల్ల కాలికి ఆపరేషన్ చేయవలిసి రావడంతో గుడివాడ ఏరియా హాస్పిటల్ లో చేరినారు. డాక్టర్లు ఆపరేషన్ చేయ్యాలని ఓ పాజిటు రక్తము కావాలని చెప్పినారు. ఈ క్రమంలో నావద్దకు వచ్చి చెప్పినారు వెంటనే మా షాపులో గుమాస్తా కంకణాల నాగరాజు వెళ్లి రక్తదానము చేయడం జరిగింది. (నాగరాజు రక్తదానము నాలుగో సారి) తరువాత ఆపరేషన్ జరిగింది. పేషెంట్ కులాసా రక్తదానము చేసిన నాగరాజు ని బుజ్జి కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో మండల జనసేన కార్యదర్శి కందుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన మండల కార్యదర్శి కందుకూరి శ్రీధర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లోరీ సర్వే పేరుతో పేద ప్రజలకు అన్యాయం జరిగింది. గ్రామ కంటాలను సైతం ప్రభుత్వ భూములు గయాలు భూములుగా అధికారులు రాజకీయ నాయకులు సృష్టించారు. దీని మూలంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతో నష్టపోయారు. మా గ్రామంలో సుమారు 40 కుటుంబాలు ఉన్న గ్రామ కంటాని ప్రభుత్వ భూమిగా మార్చేశారు. ఇదేమిటని రెవెన్యూ వారిని అడగగా పొంతనలేని సమాధానాలు చెప్తున్నారు. గతంలో ఇదే సమస్యపై ప్రభుత్వ అధికారులు కలవడం జరిగింది. అయినా మాకు న్యాయం జరగలేదు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జనసేన ఎంపీ బాలసౌరి ని కలుస్తామని అన్నారు.

## రంగా ఆశయాలకు అనుగుణంగానే రాజకీయంగా ముందుకు.. వైఎస్సార్సీపి శ్రేణులు

● గుడివాడ వైయస్సార్ సిపి కార్యాలయంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలు



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక రాజేందర్ నగర్ లోని వైయస్సార్ సిపి కార్యాలయంలో కొడాలి నాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు ఎం వి నారాయణ రెడ్డి, పాలేటి చంటి, తదితర నేతలు రంగ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. కులమతాలకు అతీతంగా.. బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యల పరిష్కారానికి వంగవీటి మోహన రంగా కృషి చేశారన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా ఎంతో కృషి చేశారని, రంగా చూపిన మార్గాలే మాకు ఆదర్శప్రాయమని కొడాలి నాని ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, అడబాల అప్పారావు, తోట శివాజీ, సింహాద్రి రాంబాబు, రేమల్లి నీలాకాంత్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, కోటప్రోలు నాగు, అల్లం రామ్మోహన్, నయనవరపు శేషు, అద్దేపల్లి హరి, హారిక, రమీజా, మాదాసు వెంకటలక్ష్మి, తోట సాయి, ఎస్కే బాజీ, షేక్ సయ్యద్, సమోసాలు నాని, తోట సాయి, కొడాలి శివ, కుమార్, జ్యోతుల మణికంత, అడపా హర్ష తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు సందు పవన్ అధ్వర్యంలో కార్మికులకు నూతన వస్త్రాల పంపిణి..



**గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా జనసేన నాయకుడు సందు పవన్ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందు పవన్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేరు నేటికి స్ఫూర్తి, ధైర్యం, త్యాగాలను సూచిస్తుందని.. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ముఖ్యంగా నాయకుడిగా ఆయన నడిచిన తీరు నేటితరం నాయకులకు స్ఫూర్తి అన్నారు. మహనీయుడు రంగా ఆశయాలను జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని సందు పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గాడి కిరణ్, సయ్యద్ నజీర్, కొల్లూరి కిరణ్, గెద్దం శ్రీను, మాసినీడి పెదకాపు, ఉంగరాల శేషగిరిరావు, వీరగాని మోహన్, షేక్ దస్తగిరి, సీతాల రామకృష్ణ, బురిడీ శాంతి నాయుడు, ఓరుపుల శ్రీను, షేక్ సర్దార్, వీర మహిళా నాయకురాలు సీతాల సుభాషిని, జీడిమూరు కనకదుర్గ, గంటా కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వేమా వెంకట్రావును సన్మానించిన కాపు సంఘ నేతలు

**కంచికచర్ల,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** టిడిపి పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి పదవి తప్పకుండా వస్తుందని దానికి నిదర్శనమే మన వేమ వెంకటరావు అని కాపు సంఘ అధ్యక్షులు డాక్టర్ పుల్లగుర ప్రభాకర్ రావు పేర్కొన్నారు. నెహ్రూ సెంటర్లో గల కాపు సంఘం కార్యాలయం నందు విజయవాడ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా పదవి చేపట్టిన వేమా వెంకట్రావును పలువురు సంఘనాయకులతో కలిసి డాక్టర్ పుల్లగూరప్రభాకర్ రావు శుక్రవారం శాలువాలతోసన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాపు సంఘం నేత సీనియర్ టిడిపి నాయకులుడాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు మాట్లాడుతూ 1982లో టిడిపి పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి పార్టీలో చేరి మాజీ మంత్రి స్వర్గీయ దేవినేని వెంకటరమణ ఆయన వెన్నంటూ ఆయన శిష్యరికంలో మంచిశిష్యుడిగా వేమా వెంకట్రావు పేరు సంపాదించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర మాజీ జలవనుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య రాష్ట్ర మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కోగంటి బాబు వారు చెప్పినటువంటి పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ టౌన్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ ఇటు టిడిపి కార్యకర్తలకు అటు ప్రజలకు అందుబాటులో ఉంటూ అందర్నీ కలుపుకుంటూ టిడిపిపార్టీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. టిడిపి పార్టీ ఎదుగుదలకు అనునిత్యం పాటుపడుతూ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ పార్టీ లో అంచలు అంచలుగా ఎదుగుతూ టిడిపి పార్టీ కోసం నిరంతరం కృషిచేసిన మన,వేమా వెంకట్రావుకు టిడిపివిజయవాడ పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా పదవి రావడం అభినందించదగ్గ విషయం అని సీనియర్ టిడిపి నాయకులుడాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు అన్నారు.



వేమా వెంకట్రావు తో డాక్టర్ పుల్లగూర మాట్లాడుతూ టిడిపి విజయవాడ పార్లమెంట్ ఉపాధ్యక్షు పదవి చేపట్టటంతో నీ బాధ్యతలు పార్టీలో మరింత పెరిగాయని టిడిపి పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలని సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు వేమ వెంకట్రావుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నంబూరు నాగేశ్వరరావు దాసరి రాము జనసేన నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు నంబూరు సుబ్బారావు బొమ్మిశెట్టి మోహన్రావు వీర్లపాడు జర్నలిస్టు అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వరప్రసాద్ గ్రంధి దుర్గారావు వాసు బర్రె సయ్యద్ హుస్సేన్ పొన్నపోల వెంకటేశ్వరరావు తదితర కాపు సంఘ నేతలు ఈ సన్మాన కార్యక్రమం పాల్గొన్నారు.

## చంద్రగూడెంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి





**చంద్రగూడెం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రగూడెంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,మండల సెక్రెటరీ కూసుమంచి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పలువురు జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ఏ.శివరాం ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ ప్రతి తిరుపతిరావు, జనసేన నాయకులు శీలం కృష్ణమూర్తి,కోటి,కడియం సత్యనారాయణ, కందుల సాంబయ్య,లంక సాంబశివరావు,కడియం బాలరాజు, రాయుడు నాగరాజు,శ్రీపాలశెట్టి వీరబాబు,కూసుమంచి రాంబాబు, దాసరి వెంకట శశి కుమార్, రజిని, దేవరకొండ సాయి,బండి పుల్లారావు,శీలం శ్రీనివాసరావు,రాజు,కడియం విజయ్,బిజెపి నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు,ప్రత్తి సాయి దాసరది,రాధా రంగా మిత్రమండలి సభ్యులు కొండూరు నవీన్,ప్రత్తి లక్ష్మణరావు,ప్రత్తి పెద్ద లక్ష్మణరావు,బండి నాగేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు.

## టిడిపిలో కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు

● అమలాపురం పార్లమెంటరీ కమిటీకు ఎన్నికైన వారికి మంత్రి సుభాష్ అభినందనలు





**రామచంద్రపురం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అమలాపురం పార్లమెంటరీ కమిటీలో సిర్రా సురేష్,వెంకటేశ్వరరావు గంగరాజు పార్లమెంట్ కార్యదర్శులుగా, వనుం వీర బ్రహ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమింపబడ్డారు. టీడీపీ పార్టీలో పదవులు రావడానికి కృషి చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజవర్గం నుండి సామాజిక సమీకరణలతో పార్టీ పదవులకు కృషి చేసిన మంత్రికు సిర్రా సురేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన గౌరవంతో పార్టీ అభివృద్ధికి,పార్టీ కార్యకలాపాలను, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగుమర్తి వీరబాబు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మందపల్లి వంశీ, ఏఎంసీ డైరెక్టర్ కందవల్లి శ్రీనివాసరావు, రామచంద్రపురం నియోజవర్గ కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ అధ్యక్షులు ఇందాసి వెంకటస్వామి, కే గంగవరం మండల అధ్యక్షులు పెందుర్తి కుమార్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**తిరువూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** తిరువూరు శాంతినగర్ కేడీసీసీ బ్యాంకు రోడ్ గీతం స్కూల్ పక్కన నూతనంగా సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం ప్రారంభం ప్రకృతి వైద్య డాక్టర్ ఎల్ వెంకన్న మాట్లాడుతూ సమాజంలో అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి అనేకమందిని జబ్బులకు గురిచేస్తున్నాయి మన ఆహారా అలవాట్లు కావచ్చు ప్రకృతి వైఫల్యాలు అవ్వచ్చు డాక్టర్లకు అంత చిక్కని రోగాలు ప్రబలుతున్నాయి వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి వైద్యము ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించుటకు సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించమని ప్రజల సహకరించాలని డాక్టర్ కోరారు

## ఘనంగా రంగా వర్ధంతి



**అవనిగడ్డ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** దివంగత నేత వంగవీటి రంగా 37వ వర్ధంతి కార్యక్రమాలు అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.రంగా అభిమానులు గ్రామగ్రామాన ఆయన విగ్రహాలకు , చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పలుచోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

## పేదల పక్షపాతి వంగవీటి మోహనరంగా



**నందిగామ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మండలం కంచల గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి కంచల గ్రామ కూటమి నాయకులతో కలసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పూలమాలలో వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన్ రంగాగారు పేద, బడుగు, బలహీన వర్గాల ఆశయలసాధన కోసం పనిచేశారని, పేదవారి హక్కుల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు రంగా అనీ,వారి పోరాట పటిమ ఎందరికో స్ఫూర్తిదాయకం, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ సజీవం అనీ వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, సినీయర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకట్రావు, తాడపనేని కోటి రామయ్య, జె. శివరామకృష్ణ , ఆర్ చిన్న బ్రహ్మం,టి. శ్రీనివాసరావు,పి. రామారావు,పి. కొండ, కోలగట్ల శ్రీనివాసరావు, మరియు నాయకులు, కంచల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యాలను అరికట్టండి



**నందిగామ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ వ్యవస్థలో అత్యంత ప్రాముఖ్యమైన న్యాయ వ్యవస్థను పరిరక్షించే న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దౌర్జన్యాల పట్ల రాష్ట్ర బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన శుక్రవారం కోర్టు విధులను న్యాయవాదులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ చిప్పగిరి ఎస్సై, పత్తికొండ ఎస్సై మరీ కొంతమంది పోలీసులు పత్తికొండ కోర్టు హాలు లో ఒక కేసులో సరెండర్ పిటిషన్ ఫైల్ చేసిన వ్యక్తిని కోర్టు హాలు నుండి దౌర్జన్యంగా బూతులు తిట్టుతూ అక్రమముగా బయటకు తీసుకు వెళుతున్న నేపథ్యంలో, అక్కడున్నటువంటి న్యాయవాదులు పోలీసు వారిని అడిగినా న్యాయవాదులను కూడా నెట్టివేసి న్యాయవాదులపై దౌర్జన్యం చేసి న్యాయవాదులు కూడా పోలీస్ స్టేషన్ లో కూర్చోబెట్టి భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన చాలా తీవ్రమైన అంశంగా పరిగణించాలని అన్నారు.న్యాయవాదుల పట్ల దౌర్జన్యం చేసి,న్యాయవాదుల హక్కులకు భంగం కలిగించిన సదరు ఎస్ఐలు విజయ్ కుమార్, సతీష్ కుమార్, మరియు పోలీసులు పై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.కోర్టు పరిధిలో కోర్టు అనుమతి లేకుండా పోలీసులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఇటువంటి వాటిని రాష్ట్రంలో ఉన్నటువంటి న్యాయవాదులందరూ ముక్తకంఠంతో పోలీసులపై కోర్టు వారు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ఉపాధ్యక్షులు వరదబోయిన విజయ్ కుమార్, ట్రెజరర్ మాదుగుల స్టాలిన్ బాబు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చావలి సాంబశివరావు, కౌన్సిల్ నెంబర్ తాడేపల్లి కాంతారావు, వేల్పుల కిషోర్, సీనియర్ న్యాయవాదులు మన్నెం నారాయణరావు, దాసరి వెంకట్రావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ సైదా, ఎక్కిరాల హనుమంతరావు, గోబేరు శివరామకృష్ణ, గుర్రాల వెంకటరత్నం, గింజుపల్లి రమేష్, వేల్పుల ప్రభాకర్, బలుసు పాటి సురేష్, ప్రభు జి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం పాలకేంద్రానికి ఈ ఏడాది రూ. 3.69 లక్షల ఆదాయం

-జనరల్ బాడీ సమావేశంలో వెల్లడించిన సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి





**మైలవరం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మండలంలోని కొత్తగూడెం పాలకేంద్రా నికి 2024-25 సంవత్సరానికి గాను రూ. 3.69 లక్షల ఆదాయం వచ్చిందని కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి తెలిపారు.శుక్రవారం అప్పిడి సాంబిరెడ్డి అధ్యక్షతన సంఘం జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు కొత్తగూడెంలోని పాల ఉత్పత్తిదా రుల కేంద్రానికి పాలు పోసి మంచి ధరను పొందాలని సూచించారు.బాడవ గ్రామానికి చెందిన పాడి రైతులు తమ గ్రామంలో కూడా వెన్న శాతం తీసే మిషన్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీంతో సాంబిరెడ్డి స్పందించి పాలు ఎక్కువగా పోస్తే రైతుల విజ్ఞప్తి మేరకు ఆటోమేటిక్ మిషన్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు చిలుకూరి రామిరెడ్డి,పాల ఉత్పత్తిదారులు, రైతులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడు రంగా

-కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** వంగవీటి మోహన రంగా వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళి అర్పించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ. కానూరు గ్రామంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ గ్రామంలోని రంగ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా ప్రజల పోరాటమే తన పోరాటం అని నమ్మిన వ్యక్తి రంగా అన్నారు.ఆయన భౌతికంగా లేకపోయినా మన ఆశయాల్లో బ్రతికే ఉన్నారన్నారు.పేదవాళ్ళు చేసే ప్రతి పోరాటంలో రంగా ఎప్పుడు బ్రతికే ఉంటాడు అని పేర్కొన్నారు.పేదల కోసమే రంగా పనిచేశారని... అందుకే ప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోయారని తెలిపారు. పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో దివి మహేష్,పుప్పాల కొండ,కనపబత్తుల సుబయ్య, చీటికీనేటి నరసింహారావు, వీర జగదీష్,జొన్నల జోజి,కనపబత్తుల రాజు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కోడూరుపాడు లో దివంగత వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి రిక్షా టాక్సీ ఆటో కార్మికులకు అండగా నిలచిన నాయకుడని అభిమానులు కొనియా డారు. ఈ కార్యక్రమంలో చందు శివ, గరికపాటి వెంకన్న, కొండపల్లి వెంకన్న, చందు శ్రీనివాసరావు, కోడేబోయినబాబి, ఇరదల నాగు, ఆళ్ల బాలకృష్ణ, ఆళ్ల భాను, చలాది నరసయ్య, చందు రాజా, అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## దివ్యాంగునికి రమణారావు ఆర్థిక సాయం




**అమలాపురం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ఉప్పలగుప్తం,భీమన పల్లి కి చెందిన వికలాంగుడు మందపల్లి వెంకట రామమూర్తికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు.పేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు వెంకట రామమూర్తి గృహ నిర్మాణం చేపట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు.విషయం తెలుసుకున్న రమణారావు వెంకట రామమూర్తికి సమకూర్చిన రూ.15 వేలు చెక్కును వెంకట రామమూర్తికి గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు,ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్,నేరేడుమిల్లి శ్రీను,పరమట రాజేష్, విప్పర్తి రమేష్,ఎస్. చిరంజీవి, ఆంజనేయులు, మణికంఠ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగూడెంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి



**జి.కొండూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్లటూరు గ్రామంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామానికి చెందిన గుమ్మడపు రవీంద్ర రాణా ఆధ్వర్యంలో ఆయన స్వగృహం లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వంగవీటి మోహన రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో పీ ఏ సీ ఎస్ మాజీ చైర్మన్ గుమ్మడపు ముద్వా నవ వెంకట కృష్ణ ప్రసాద్, మందా నోవా, వేల్పూరి మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామినీ దర్శించుకున్న బి. సి.నేత " భేరి "కుటుంబం



**సిద్దిపేట, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** సిద్దిపేట జిల్లా శ్రీ కొమరవెల్లి మల్లన్నను బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకునీ మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కొండపోచమ్మ అమ్మవారి కర్నాకటాక్షాలు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతోటి ఆనందంగా జీవించాలని స్వామి అమ్మవారిని వేడుకున్నారు.

## మునిపేడ గ్రామంలో రీ సర్వే పై అవగాహన సదస్సు



**కృత్తివెన్ను ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** క ృత్తివెన్ను మండలం మునిపేడ గ్రామ ప్రజలకు మరియు గ్రామంలో భూముల గల రైతులకు మునిపెడ గ్రామ పంచాయతీ సంబంధించి 4 ఫేస్ లో ప్రభుత్వం వారు రీ సర్వే చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు జనవరి రెండవ తారీకు నుండి ఈ రీ సర్వే ప్రారంబిస్తున్నట్లు. సదర్ సర్వే పై పూర్తి వివరాలు రైతులు తెలుసుకోవాలని క ృత్తివెన్ను మండల తాసిల్దార్ ఏ ల్ శశికుమార్ శుక్రవారం మునిపేడ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభ నిర్వహించి తెలియజేశారు వారితో పాటు మండల సర్వేయర్ శ్రీనివాసరావు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవి గ్రామ సర్పంచ్ పిన్నింటి సతీష్ నీటి సంఘం అధ్యక్షులు తోట జయలక్ష్మి టీడీపీ సీనియర్ నాయుకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ తోట నాగబాబు గంటా బాల మురళి కృష్ణ దసరి నవీన్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి నిర్వహించిన ప్రజాధర్బార్ కు విశేష స్పందన..

- 16 ఫిర్యాదులకు పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు.
- కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారాలు.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ...







**ఏలూరు/నూజివీడు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** నూజివీడు రాష్ట్రమంత్రి కార్యాలయంలో శుక్రవారం ప్రజాధరారే నిర్వహించి అర్జీలను రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి 16 అర్జీలను స్వీకరించారు. కొన్నిటిని అక్కడికక్కడే అధికారులకు తక్షణ ఆదేశాలిచ్చి పరిష్కరించారు. ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాధర్బారులో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. వార వారం నిర్వహించే ప్రజాధర్బారుకు నియోజకవర్గం నాలుగు మండలాలు నుండి ప్రజలు వస్తున్నారని, వచ్చిన అర్జీలను సంబంధిత శాఖలు అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. కాలయాపన, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తే, ప్రజలు సంత ృప్తిని పొందుతారని, అర్జీలు సంఖ్య తగ్గుతుందని అధికారులు మనస్సుపెట్టి అర్జీలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ గ్రామాలు నుండి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో కేటీఎం 160 డ్యూక్ టెస్ట్ రైడ్

-కేటీఎం నిపుణుల పర్యవేక్షణలో కేటీఎం 160 డ్యూక్ డ్రైవింగ్







**రాజమండ్రి,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రీమియం మోటార్‌సైకిల్ గా పేరుగాంచిన రేసింగ్ బైక్ బ్రాండ్ అయిన కేటీఎం 160 డ్యూక్ బైక్ టెస్ట్ రైడ్ చేసే అవకాశాన్ని రాజమండ్రి నగర వాసులకు కల్పిస్తున్నట్టు బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రో బైకింగ్ హెడ్ మానిక్ నాంగియా తెలిపారు. ఈ మేరకు తాము తాజాగా రూపొందించిన కెటిఎమ్ ఆరెంజ్ ఎక్స్ పీ - 160 ను తమ రైడింగ్ నిపుణుల పర్యవేక్షణలో రాజమండ్రి లోని ఆసక్తి కలవారు ఎవరైనా ఇది కేటీఎం 160 డ్యూక్ ను నడిపి చూడవచ్చని చెప్పారు. రైడింగ్ ప్రియులు అనుభవించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన, ట్రాక్ ఫస్ట్ అనుభవం. ఈ మోటార్‌సైకిల్‌ను అనుభూతి చెందడానికి ఒక నవ మార్గంగా రూపొందించబడిన ఆరెంజ్ ఎక్స్ పి - 160 కేటీఎం నిపుణుల మార్గదర్శకత్వంలో ఎవరైనా సరే 160 డ్యూక్ బైక్‌ను సరైన ట్రాక్‌పై టెస్ట్ రైడ్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం పుణెలో నవంబర్ 29, 2025న ప్రారంభమైందని, భారతదేశం అంతటా 40 కి పైగా పట్టణాలకు విస్తరించనుందన్నారు. ఇది మీ నగరానికి రేపు రాజమండ్రి వస్తుంది. ఇది దేశంలో కేటీఎం చేపట్టిన అతిపెద్ద అనుభవపూర్వక కార్యక్రమాలలో ఒకటిగా నిలవనుందన్నారు. ముఖ్య నగరాల్లోని గో కార్ట్ ట్రాక్‌లపై నిర్వహించబడుతున్న ఆరెంజ్ ఎక్స్ పీ -160, కేటీఎం 160 డ్యూక్ తన అత్యుత్తమ పనితీరును కనబరిచే ట్రాక్‌పైనే బైక్‌ను ప్రదర్శిస్తుందన్నారు. ఇది రైడర్‌లకు సురక్షితమైన, నియంత్రిత మరియు లీనమయ్యే 'రైడ్ & లెర్న్' వాతావరణాన్ని అందిస్తుందని, సాధారణ రోడ్లపై ఎన్నడూ తెలుసుకోలేని విధంగా రేసింగ్ మోటార్‌సైకిల్ యొక్క అంతర్గత నిర్మాణాన్ని ఇది తెలియజేస్తుందన్నారు. స్వచ్ఛమైన కేటీఎం ఇంజనీరింగ్ తో కేటీఎం 160 డ్యూక్ తేలికపాటి 164.2 సిసి సింగిల్ సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ తో పనిచేస్తుందన్నారు. ఇది క్లాస్ లీడింగ్ అయిన 19 పీ ఎస్ శక్తిని మరియు 15.5 ఎన్ ఎం టార్క్‌ను అందిస్తుందని, 160 ప్లాట్‌ఫారమ్ స్వచ్ఛమైన పనితీరు ఇంజనీరింగ్‌పై కేటీఎం యొక్క ముఖ్య దృష్టిని కొనసాగిస్తుందన్నారు. కొనుగోలు చేసే మొదటి మోటార్‌సైకిల్ అయినా లేదా అప్‌గ్రేడ్ అయినా, డ్యూక్ 160 అనేది తప్పక అనుభూతి చెందవలసిన అను భవం అని, ఇందులో ఇప్పుడు 160సిసి నుండి 400సిసి వరకు నాలుగు మోటార్‌సైకిళ్లు ఉన్నాయని తెలిపారు.

# రామన్నపేట రోడ్డు కు వంగవీటి రంగా మార్గ్ గ నామకరణం చేయాలి



**నందిగామ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక గాంధీ సెంటర్లో నియోజకవర్గ జనసైనికులు పేద బడుగు బలహీన వర్గాల పెన్నిధి, విజయవాడ తూర్పు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందరరేగా రంగా విగ్రహానికి జనసైనికులు పాలాభిషేకం చేసి పుష్పాలంకరణతో నివాళులర్పించారు.ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు పూజారి రాజేష్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన పేదల సంక్షేమమే ఆశయంగా కడదాక పోరాడారని, పేదల ఇళ్ల పట్టాల కోసం ప్రాణ త్యాగం చేశారని,మోహనరంగా లాంటి నాయకుడు రాజకీయాలలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ని రాజకీయాలలో గొప్ప సూర్తిదాయకంగా నిలిచిపోయారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అవిరళ క ృషి చేసిన వంగవీటి మోహన రంగా పేరును పట్టణంలోని రామన్నపేట రోడ్డుకు పెట్టాలని రంగా అభిమానులు గా, జనసైనికులు గా కోరుతున్నామని పూజారి రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కామిశెట్టి వెంకటేశ్వరరావు, గుండాల బాలాజీ, పోలిశెట్టి వరుణ్, బీజేపీ నాయకులు వందేమాతరం అశోక్, నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు రామిశెట్టి బుజ్జి, రామిరెడ్డి నరసింహారావు, తానూరి సుధాకర్, తాటి నరేంద్ర, కొత్త రామ్ గోపాల్, వీరులపాడు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అజారుద్దీన్, నందిగామ మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగంశెట్టి శ్రీనివాస్, సిద్ధివినాయక ల్యాబ్ రవీంద్ర, ఆకుల నరసింహ , తెలుగుదేశం పార్టీ 20 వ వార్డు ఇంచార్జ్ దుగ్గిదేవి గోపి, తెప్పలు కోటేశ్వర రావు, పలువురు హాజరై వంగవీటి మోహనరంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణత్యాగం చేశారని తెలుగు ప్రజలు ఆయన్ను ఒక పోరాట యోధుడిగా ఆదర్శమూర్తిగా రంగాని తలుచుకుంటూ ఉంటారనీ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర ప్రజా దర్బార్

-ఎంపీ కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి



**కాకినాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే ధ్యేయంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన 36వ వారం ప్రజా దర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. కాకినాడ జిల్లా నలుమూలలతో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పెన్షన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సీఎంఆర్‌ఎఫ్, చంద్రన్న బీమా తదితర సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. పెద్దాపురం నియోజవర్గం, పెద్దాపురం మండలం జి. రాగంపేట గ్రామంలోని భాస్కర కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజా దర్బార్‌కు హాజరై, దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన భూమిలో నివసిస్తున్న తమకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని ప్రత్యేకంగా అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా కార్యాలయ సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఇల్లు పట్టాల సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.జి.రాగంపేట గ్రామ మహిళలు సమర్పించిన అర్జీపై స్పందిస్తూ, ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే భాస్కర కాలనీకి త్రాగునీటి సదుపాయం కల్పించారని, అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇల్లు పట్టాలు అందించే దిశగా ఎమ్మెల్యే రాజప్ప కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మరోసారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన ఇల్లు పట్టాలు మంజూరు అయ్యేలా తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ వారం ప్రజా దర్బార్‌లో మొత్తం 20 అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జున్నూరు బాబ్జి, సిరియాల కొండబాబు, కామాడి దశరథ్, చీకట్ల వెంకటేష్, బంగారు రాజు, గౌరీ శంకర్, డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్, ఐటీడీపీ పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188